

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 11 సెప్టెంబర్ 2024 15 పేజీలు

డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న

యువ రైతు

- తక్కువ శ్రమతో.... ఎక్కువ లాభాలు
- డ్రాగన్ ఫ్రూట్‌తో దీర్ఘకాలిక లాభాలు

సూర్య, వీణవంక:

సాగులో రైతులు ఎదుర్కొనే కష్టనష్టాలకు పరిష్కారం చూపాలనే సదుద్దేశంతో ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివిన యువరైతు సాగు బాట పట్టాడు. వ్యవసాయం మీద ఉన్న మక్కువతో స్వగ్రామంలో ఇదివరకు ఏ రైతు సాగు చేయని పంటను పండిస్తున్నాడు. అమెరికా, చైనా వంటి దేశాల్లో అధిక మొత్తంలో సాగయ్యే డ్రాగన్ పండ్లను వీణవంక మండలానికి పరిచయం చేస్తున్నాడు. కట్కూరి రాజేందర్ రెడ్డి. 2లో

ఏ పార్టీ టికెట్ ఇస్తే

ఆ జెండా ఎత్తుకుంటా..

- అన్ని పార్టీలతో సత్సంబంధాలు.
- నా స్వస్థలం జగిత్యాల జిల్లా అందుకే ఇక్కడి నుండే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నా
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

సూర్య జగిత్యాల ప్రతినిధి

రాబోయే శాసన మండలి ఎన్నికల్లో విద్యావంతుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను పోటీలో ఉంటున్నానని తనకు ఏ పార్టీ టికెట్ ఇస్తే ఆ పార్టీ జెండా ఎత్తుకుంటానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చిన్ననాటి నుండి ఎంతో (మిగతా 2లో)

సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి,

మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

2లో

కరీంనగర్ - హసన్ పర్తి

2లో

కొత్త రైల్వే లేన్‌కు అనుమతి ఇవ్వండి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయండి
- జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్ ప్రెస్ ఆగేలా ఆదేశించండి
- రైల్వే మంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లేఖ

మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి

సూర్య రాజన్న సిరిసిల్ల.

- మానసిక ఒత్తిడి, మానసిక సమస్యలతో బాధపడేవారు టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా ఉచిత వైద్య సేవలు పొందాలి
- ఆత్మహత్యల నివారణ దినం పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2లో

డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న యువరైతు

- కట్కూరి రాజేందర్ రెడ్డి

సూర్య వీణవంక

తనకున్న ఐదు ఎకరాల్లో మూడు ఎకరాలు డ్రాగన్ ఫ్రూట్ ను పూర్తి సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్నాడు. డిమాండ్ ఉన్న పండ్లను ఎంచుకుని సాగు చేస్తే మంచి ఆదాయం వస్తుందంటున్నాడు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఈ యువరైతు పేరు కట్కూరి రాజేందర్ రెడ్డి. ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివి హాస్పటలిటీ లో ఉద్యోగి అయిన రాజేందర్ రెడ్డి కరోనా సమయంలో తన ఉద్యోగాన్ని వీడి స్వగ్రామంలో సేద్యం చేయాలనుకున్నాడు. అందరిలా వరి, ఇతర సంప్రదాయ పంటల సాగుకు ఆసక్తి చూపలేదు ఈ రైతు. తక్కువ శ్రమతో నష్టం లేని పంట ఏదైనా ఉందా అంటూ వెతుకులాట మొదలుపెట్టాడు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న డ్రాగన్ పండ్ల సాగు గురించి తెలుసుకున్నాడు. ఇది వరకు ఎన్నడూ జిల్లాలో ఏ రైతు సాగు చేయనటువంటి పంట వేయాలని హైదరాబాద్, విజయవాడ, గుంటూరు లాంటి ప్రదేశాలలో డ్రాగన్ ఫ్రూట్ పై రీసెర్చ్ చేసి తిరిగి పంట సాగు

పై అవగాహన పెంచుకున్నాడు. హైదరాబాద్ నుంచి మొక్కలను తెప్పించుకుని మూడు ఎకరాల్లో మొక్కలను నాటి ప్రయోగాత్మకంగా డ్రాగన్ పండ్లను సాగు చేస్తున్నాడు. వరి, ఇతర సాంప్రదాయ పంటల వల్ల నష్టమే తప్ప లాభాలు లేకుండా పోయాయని, నష్టం లేకుండా కొన్ని సంవత్సరాల వరకూ ఫలసాయంతో పాటు అధికదిగుబడి, ఆదాయం వచ్చే పంటగా ఈ డ్రాగన్ ఫ్రూట్ కనపడిందంటున్నాడు. మొదటి సంవత్సరం ఎకరాకు రెండు నుంచి మూడు టన్నుల దిగుబడి వస్తే రెండవ సంవత్సరం 4 నుంచి ఆరు టన్నుల వరకూ వస్తుంది. ఒక్కొక్క పండు 300 నుండి 400 గ్రాముల బరువు ఉంటుంది. ఎకరా పంట సాగుకు సుమారు 4 నుంచి 8 లక్షల వరకు ఖర్చు అవుతుంది. తక్కువ నీటి యాజమాన్యంతో సేంద్రియ ఎరువులనే వాడుతూ డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసుకోవచ్చంటున్నాడు రాజేందర్. చీడపీడల సమస్యపెద్దగా ఉండదంటున్నాడు. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ఆసక్తి చూపే రైతులకు అవగాహన కల్పిస్తామంటున్నాడు ఈ రైతు.

కెమికల్ రహిత పంటను అందించడమే నా లక్ష్యం

- రాజేందర్ రెడ్డి

ప్రజలకు కెమికల్ లేని పంటను అందించాలనే సదుద్దేశంతో కరోనా సమయంలో డ్రాగన్ ఫ్రూట్ గురించి తెలుసుకొని పంటను పండించడం జరుగుతుందని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పు డున్న పరిస్థితుల దృశ్య సాధారణ ప్రజలు తిందా మంటే ధరలు అందుబాటులో లేకుండా పోయాం ఱు. అలాగే యువ రైతులు ముందుకు వచ్చి ఈ పంటను సాగు చేస్తే కిలోకు 50 నుంచి 100 రూపా యల చొప్పున ధరలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. ఈ డ్రాగన్ ఫ్రూట్ పండించడం వల్ల లాభాలే తప్ప నష్టాలు లేవని తెలిపాడు.

కరీంనగర్ - హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ కు అనుమతి ఇవ్వండి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ – హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్ లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లేన్ నిర్మాణం పూర్తయితే తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్ %-% వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ రైల్వే మంత్రికి బండి సంజయ్ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్ లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలన మెరుగుపర్చాలని, పార్కింగ్ ను విస్తరించాలని, సోలార్ ప్యానెళ్లను అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజప్తి చేశారు.

డీ-అడిక్షన్ సెంటర్ ను

పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురండి

-రుడా ఏర్పాటు సాధ్యాసాధ్యాల పై నివేదిక తయారు చేయండి -పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సూర్య-గోదావరిఖని:

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డీ–అడిక్షన్ సెంటర్ ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇక్కడి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రికార్డులను పరిశీలించారు. భవిత సెంటర్ ను కలెక్టర్ సందర్శించి దివ్యాంగ పిల్లలకు అందుతున్న సేవల పై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 10 పడకల డీ–అడిక్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అక్కడ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాలకు బానిసనిలైన వారికి 15 రోజుల పాటు ప్రత్యేకంగా చికిత్స అందించి, ఆ మత్తు

నుంచి శాశ్వత విముక్తి కలిగేలా చూడాలని, దీనికి అవసరమైన చర్యలను తీసుకోవడంతో పాటు రోగులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి రామగుండం పురపాలక కార్యాలయంలో టీ.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా రూ.100 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు, అమృత్ 2.0 క్రింద చేపట్టిన పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నగరంలో ప్రారంభమైన సెంట్రల్ లైటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోడ్లు, డ్రెయిన్ల, జంక్షన్ ల అభివృద్ధి మొదలగు పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ 2.0 క్రింద శంకుస్థాపన జరిగిన పనులు త్వరితగతిన క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని, పన్నుల వసూలు మరింత మెరుగు పర్చుకోవాలని సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని, చట్ట ప్రకారం వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(రుడా) ఏర్పాటుకు గల అవకాశాలపై చర్చించిన కలెక్టర్ దీని సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని అధికారులకు చెప్పారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్, సీఈ శివానంద, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపీఓ అలేఖ్య తదితరులు ఉన్నారు.

మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి

సూర్య రాజన్న సిరిసిల్ల.

మానసిక ఒత్తిడి, మానసిక సమస్యలతో బాధపడేవారు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో టోల్ ఫ్రీ నెంబర్ 14416 పోస్టర్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎంహెచ్ఓ వసంతరావు తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి ఆత్మ హత్యల నివారణ గురించి అవగాహన కల్పించాలని, యువత, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మానసిక సమస్యలకు చికిత్స తీసుకునే కంటే వీటిని దాచి పెట్టేందుకు చాలా మంది ప్రయత్నిస్తారని, ఈ సమస్యపై మాట్లాడేందుకు చాలా మంది ఇష్టపడరని వివరించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రుల్లో మానసిక కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, చికిత్స పూర్తిగా ఉచితముగా అందిస్తామని, వారియొక్క వివరాలు గోప్యముగా ఉంటాయని స్పష్టం చేశారు. ఆత్మహత్యలను అడ్డుకోవడంలో టెలీమానాస్ (టోల్ ఫ్రీ నెంబర్ 14416) సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు వియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యుల సూచన మేరకు సూచించిన మోతాదులో మందులు వాడితే ఆత్మ హత్యలు నివారించ బడుతాయని అన్నారు, సమాజం, చుట్టూ ప్రక్కల వారు ఆత్మ న్యూనత భావనతో ఉన్న వారికి చేయూత ఇవ్వాలని, అవగాహనతో మెలగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్య నిపుణులు ప్రవీణ్ కుమార్, డాక్టర్ నయీమా జహా తదితరులు పాల్గొన్నారు.

ఏ పార్టీ టికెట్ ఇస్తే ఆ జెండా ఎత్తుకుంటా...

(మొదటి పేజీ తరువాయి)

కష్టపడి చదివి ఈ స్థాయికి ఎదిగానని విద్యారంగంలోని కష్టాలు, లోపాలు తనకు బాగా తెలుసు అన్నారు. తాను గత 34 సంవత్సరాలుగా విద్యారంగంలో అనేక సేవలు అందించామని వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైన ఉత్తమ విద్యను అందించి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరుని సంపాదించుకున్నానన్నారు. తన స్వస్థలం జగిత్యాల జిల్లా కావడం వల్ల తాను ఇక్కడినుండే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నానని తెలిపారు. విద్యారంగంలో తన సేవలను గుర్తించి కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలు తనకు టికెట్ కేటాయిస్తే తన శ్రేయోభిలాషుల, సన్నిహితుల, పలువురు విద్యావంతుల అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకుంటానని అన్నారు. ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి గురువు లాంటివారని ఎమ్మెల్సీ ఆశీస్సులు తనకు ఉన్నాయని నరేందర్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో ఉన్నటువంటి పలు సమస్యలను పరిష్కరించే దిశగా తాను ఉద్యమిస్తానని, జగిత్యాల బిడ్డగా గుర్తించి విద్యావంతులు తనకు మద్దతు తెలపాలని నరేందర్ రెడ్డి కోరారు.

సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ.."

సూర్య జగిత్యాల ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ అని కొనియాడారు. బహుజన ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి, కృషి గురించి కలెక్టర్ తెలిపారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి రోజులను కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ భావితరాలకు ఆమె స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పొన్నం ప్రభాకర్ కరీంనగర్ మంత్రా, సిద్దిపేట మంత్రా...?

- కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి ఒక్క రూపాయి మంజూరు చేశారా?

- చెప్పేది కరీంనగర్ మంత్రి అని, చేసింది మాత్రం శూన్యం - మేయర్ యాదగిరి సునీల్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గత ప్రభుత్వ పరిపాలనలో కరీంనగర్ నగం పాలక సంస్థలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు ఎందుకు జరగడం లేదని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రశ్నించారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రోజు విలేకరుల సమావేశంలో మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై మండి పడ్డారు. పొన్నం ప్రభాకర్ మీరు కరీంనగర్ మంత్రా, సిద్దిపేట మంత్రా అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా కేబినెట్ లోట్కు మీరు మంత్రిగా ఎన్నికై ఏ రోజైనా నగరపాలక సంస్థ కు ఒక్క రూపాయి అయినా నిధులు మంజూరు చేశారా చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పేది కరీంనగర్ పేరు చేసేది మాత్రం శూన్యం అని మండి పడ్డారు. పొన్నం ప్రభాకర్ కు ఎందుకు ఇంత వివక్ష ప్రజలు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. గత 3 నెలల క్రితం పాలకవర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశం తర్వాత నగరపాలక సంస్థ కు ఏదైనా ప్రయోజనం కలిగిందా అని ప్రశ్నించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కి నిధులు తేవడం మీకు చేత కాకపోతే సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం మానుకోవాలని మండి పడ్డారు. సీఎం అస్యూరెన్స్ నిధులు విడుదల చేయక కాంట్రాక్టర్లు పని చేయడం మానేశారు. వాటిని విడుదల చేయాలని మండి పడ్డారు. సీఎం అస్యూరెన్స్ నిధులు విడుదల చేయకపోవడం మంత్రిగా మీ అసమర్థత కాదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ ఆయాంలో నగరపాలక సంస్థ లో జరిగిన అభివృద్ధి ఇప్పుడు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. పవర్ ఫుల్ మంత్రి అంటారు మీ పవర్ నగరపాలక సంస్థ అభివృద్ధి మీద వాడండని సూచన చేశారు. కరీంనగర్ ప్రజల మీద మీకు ఎందుకు ఇంత వివక్ష అని అన్నారు. మిమ్మల్ని ఓడించారనే కక్షతో కరీంనగర్ అభివృద్ధికి అడ్డుపడకండి. మీకు నగరం అభివృద్ధి కావాలని ఏ మాత్నం ఆలోచన ఉన్నా నగరపాలక సంస్థకు 100 కోట్ల నిధులు మంజూరు చేసి సీఎం అస్యూరెన్స్ నిధుల బిల్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహకారంతో నగరానికి స్మార్ట్ సిటీ హోదా వచ్చిందన్నారు. వెయ్యి కోట్ల నిధులు మంజూరై ఇప్పటి వరకు దాదాపు 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరంలో అభివృద్ధి ఆగిపోయిందని ప్రజలు అంటున్నారు. మీ 10 నెలల పరిపాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు కోరుకున్నట్లు ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి భాగస్వాములు కావాలని కోరారు. మీరు నిధులు తెచ్చి కరీంనగర్‌ను అభివృద్ధి చేస్తే స్వాగతిస్తాం మీకు సన్మానాలు చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి కి మీ సహకారం అందించండి మేము స్వాగతిస్తాం అని అన్నారు. నిధులు తేవడంలో మీరు విఫలం చెందితే నగర ప్రజల మీద మీకు వివక్ష, కక్ష ఉందనే మాట నిజం అని బావించడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పాలకవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

శాతవాహనకి రెగ్యులర్ వైస్‌ఛాన్స్‌లర్ నియమించాలి

- ఎబివిపి

సూర్య కరీంనగర్ టౌన్

శాతవాహన యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బంది నియమించాలి. ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ నియమించాలని అలాగే నూతన, వృత్తి కోర్సులను ప్రవేశపెట్టి పి హెచ్ డి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాతవాహన యూనివర్సిటీని ముట్టడించడం జరిగింది.అంతరం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్, యూనివర్సిటీ నాయకులు రాష్ట్ర కార్య సమితి సభ్యులు జెల్లపెల్లి అంజన్న మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ ప్రారంభమై ఉన్నప్పటినుండి ఇప్పటివరకు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు గత ప్రభుత్వం యూనివర్సిటీలను విస్మరించి పేద మధ్య తరగతి విద్యార్థుల ఆశయాల పై నీళ్ళు చల్లిందే కాకుండా యూనివర్సిటీల ప్రగతిని అదో పాతాళానికి తొక్కేసింది ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్న శాతవాహన యూనివర్సిటీకి కనీసం రెగ్యులర్ విసిని నియమించక పోవడం రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా పైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. ఈ ప్రభుత్వం విసిలను నియమించడం దేవుడెరుగు కానీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యాశాఖకు మంత్రిని నియమించాలి శాతవాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వీసి నియమించి అలాగే నూతన కోర్సులను ప్రవేశపెట్టాలి భోదన బోధనేతర సిబ్బందిని నియమించి విద్యార్థులకు మెరుగైన హాస్టల్ వసతిని కల్పించాలి.యూనివర్సిటీ అభివృద్ధి కోసం విద్యార్థుల ప్రగతి కోసం Ph.D అవకాశం కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో అనేక రకాల అవకతకలతో పేద మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. యూనివర్సిటీ అధికారం నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ ఉన్న అధికారులు ఎవరూ స్పందించకపోవడం చాలా బాధాకరం యొక్క సమస్యల పైన అధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్,రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్ ,జిల్లా కన్వీనర్లు పూసాల విష్ణు, మాడవేణి సునీల్, బండి రాజశేఖర్, సామలపల్లి ప్రశాంత్, నగర కార్యదర్శిలు భామండ్ల నందు, రాజు, సిద్ధార్థ, వరుణ్, హాస్టల్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, ఓమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు, శ్రీపతి సాయి తేజ అజయ్, నాయకులు శ్రీ వర్ధన్, ప్రదీప్, విగ్నేష్, అనిల్, విష్ణు ,ప్రశాంత్ హరి ఓం, మారుతి, మెరుగు సిద్ధార్థ, మనీషా, అలేఖ్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

దాశరథి పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ మృతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

విఖ్యాత కవి సంస్కృతాంధ్ర పండితులు,సంస్కృతాంధ్ర భాషల్లో 50కిపైగా రచనలుచేసిన అవధాని దాశరథి పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ పరమపదించారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయాచితంవారు మంగళ వారం తుదిశ్వాస విడిచారు. ఆది శంకరాచార్యులు రచించిన 'సౌందర్యలహరి'పై పరిశోధనలకుగాను 1994లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా, స్వర్ణపతకం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రతిష్టాత్మక దాశరథి పురస్కారంతో వారిని ఘనంగా సన్మానించింది. అయాచి తం వారి నిర్యాణం తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటు ఆ మహానుభావుడికి తెలంగాణ రచయితల సంఘం శ్రద్ధాంజలి ఘటిస్తోందని కొత్త అనిల్ కుమార్, దొమ్మాటి శంకర్ ప్రసాద్ అన్నారు.

వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వెలిచాల

సూర్య కరీంనగర్ ప్రతినిధి

శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ నగర పరిధిలోని శాస్త్రి రోడ్, గంజ్ మార్కెట్ ,టవర్ సర్కిల్ , భగత్ సింగ్ సర్కిల్‌లోగల వినాయక పూజా కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నరు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, పోరండ్ల రమేష్ సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి,48 డివిజన్ అధ్యక్షులు, గంగుల దిలీప్ కుమార్, మార్క రాజు, మాడిశెట్టి కిషన్, కట్ట జగన్, పాల్తేపు కిషన్, కీర్తి శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

లీడ్ ఇండియా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ శిక్షణ

సూర్య కరీంనగర్ టౌన్

ఏ పి జె అబ్దుల్ కలాం స్థాపించిన లీడ్ ఇండియా యువ సాధికార ఉద్యమం నేడు లీడ్ ఇండియా-2047 నేతృత్వంలో సెప్టెంబర్ 13 నుండి 16 సెప్టెంబర్ 2024 వరకు నిరుద్యోగ డిగ్రీ, బి ఈడి లేదా పీజీ అర్హతలు కలిగిన యువతకు నాలుగు రోజుల పాటు హైదరాబాదులో "ట్రేనింగ్ ఫర్ ట్రేనర్స్" శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కరీంనగర్ లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లీడ్ ఇండియా నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న యువత తిరిగి విద్యాలయాల్లో విద్యార్థినీవిద్యార్థులకు పలు అంశాల్లో శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఈ శిక్షణకు ఎంపికైన యువతకు నెలకు రూ 10,000/- నుంచి రూ 15,000/- వరకు గౌరవ వేతనం ఇవ్వబడుతుంది. ఉద్యోగ సాధన నైపుణ్యాలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నైపుణ్యాలు, వ్యక్తిత్వం నిర్మాణ అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఈ అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకొని యువభారతావనిలో నైపుణ్యాలు పెంచి, ప్రపంచ దేశాల్లో భారత్ కీర్తిని ఇనుమడింపజేసే యజ్ఞంలో పాలుపంచుకోవాలని లీడ్ ఇండియా సహ-వ్యస్థాపకులు డా: నల్లబోయిన సుదర్శన ఆచార్య సూచించారు. పేర్ల నమోదుకు సంబంధించిన పూర్తి వివరాలకు 89971 74794, 92473 01264, 99635 46666 సెల్ ఫోన్లలో లేదా LIFM.2047@gmail.comలో సంప్రదించగలరు.

దోపిడీకి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన వీర వనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ

- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

సూర్య కరీంనగర్ టౌన్

నిజాం పరిపాలనలో పటేల్,పట్వారి,దేశ్ ముఖ్‌ల ఆగడాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన వీర వనిత చిట్యాల (చాకలి)ఐలమ్మ అని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కొనియాడారు. మంగళవారం ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని ప్రతిమ మల్టీప్లెక్స్ చౌరస్తాలో గల ఐలమ్మ విగ్రహానికి మర్రి వెంకటస్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అయ్యా నీ బాంచెన్ అని వెట్టిచాకిరి,బానిసత్వానికి వ్యతిరేకంగా,పటేల్ పట్వారీల,దొరల,దేశ్ ముఖ్‌ల ఆగడాలను, అన్యాయాలను ఎదిరించిన వీరనారి పాలకుర్తి కి చెందిన చిట్యాల ఐలమ్మ అని ఆమె త్యాగం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బు చ్చన్న యాదవ్, పైడిపెల్లి రాజు,కిన్నెర మల్లవ్వ, నలువాల సదానందం, నా యకులు తిప్పారపు సత్యనారాయణ చారి,నల్లగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు కొట్టే మురళీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూభూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడించిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె చూపిన తెగువ స్త్రీ జాతికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ నివాళులర్పించారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్ కుమార్, కరండ్ల మధుకర్, ఏన్నం ప్రకాష్ గుండారపు సంపత్, పొన్నాల రాము, ఇసపెల్లి మహేష్, కొల్లూరి రాజు, కొత్తకొండ వెంకట సాయి, తుర్తి శ్రీనివాస్ చిక్కులకిరణ్, భరత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

జగిత్యాల

బుధవారం 11 సెప్టెంబర్ 2024 4

పిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించాలి

- ఐసిడిఎస్ ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలి - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య పెగడపల్లి

5 సంవత్సరాలలోపు పిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించి ఎదుగుదలకు దోహదపడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు, పెగడపల్లి మండలంలోని నామాపూర్ గ్రామంలో మంగళవారం గర్భిణీలు, బాలింతలలో రక్త హీనతను నివారించి పోషణ కోసం "మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో "పోషణ మాస కార్యక్రమన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లల్లో లోప పోషణను, నివారించడానికి పోషణ మాసం అనే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలందరికీ అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఉండే అంగన్ వాడి యొక్క సేవలను అన్నింటినీ ఉపయోగించుకోవాలని కార్యక్రమానికి వచ్చిన పిల్లలు, తల్లులకు సూచించారు. అంగన్‌వాడి కేంద్రాలలో



పిల్లల ఎత్తులు, బరువులు నెలవారీగా క్రమం తప్పకుండా చూసుకోవాలని పేర్కొన్నారు, అంగన్ వాడి ద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని కూడా అందరూ వినియోగించుకోవాలని సూచించారు. పిల్లకు పోషణ భి పాడాయి భి' అనే కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు, పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం నుంచే అంగన్ వాడి కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా ప్రభుత్వంచే గుర్తింపు పొందినందున, పిల్లలకు ప్రత్యేకమైన పాఠ్యాంశాలను రూపొందించినట్లు తెలిపారు. వీటి ద్వారా పిల్లలు శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలకు తల్లి దండ్రులు స్మార్ట్ ఫోన్లు ఇవ్వరాదని అలా ఇవ్వడం ద్వారా పిల్లల కంటి చూపుకు ప్రమాదమని, అలాగే పిల్లలకు జంక్ ఫుడ్ వంటి పదార్థాలను తినిపించరాదని తల్లిదండ్రులను కోరారు. పిల్లలకు రెండున్నర సంవత్సరాల కాలంలో పిల్లల మెదడు అభివృద్ధి చెందుతుందని పిల్లలకు సరైన పోషణను అందించాలని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యకమైన పోషక ఆహార ప్రదర్శనను అధికారులతో పాటు విక్షించారు. బాల అమృతంచే తయారు చేసిన పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధు సుధన్,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, మండల తాసిల్దార్ బి రవీందర్ ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి సిడిపిఓ వీరలక్ష్మి, సూపర్ వైజర్లు, సుభద్ర పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన
ఆదివాసీ గోండు గూడెం ప్రజలు

సూర్య బీర్పూర్



బీర్పూర్ మండలం మంగెల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం గొండుగూడెం ప్రజలు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ సర్పంచ్ లు శారద నరేందర్, మహిపాల్ రెడ్డి,మారుతి, మాజీ ఎంపీటీసీ నారపాకా రమేష్,మాజీ ఉప సర్పంచ్ హరీష్, రామచంద్రం, భీం రావు, జలపాతి, శ్రీనివాస్, లక్ష్మణ్, మానుకు,ప్రవీణ్,వినోద్, గోండు గూడెం ఆదివాసీ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నేత హఠాన్మరణం

సూర్య జగిత్యాల టౌన్

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, జగిత్యాల పట్టణంలోని16వ వార్డు కి చెందిన చంద్రపలుక పద్మ భూషణ్ (53) ఆకస్మికంగా మృతి చెందారు.గత రెండు రోజుల క్రితం పద్మభూషణ్ గుండెపోటుకు గురి కాగా, చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.పద్మభూషణ్ మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో భాగంగా జేఏసీ ఇచ్చిన ప్రతి పిలుపులో పాలు పంచుకుని తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారు. పద్మభూషణ్ ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పలువురు నాయకులు పద్మభూషణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చంద్రపలుక పద్మభూషణ్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పెగడపల్లి తాసిల్దార్‌గా రవీందర్

సూర్య పెగడపల్లి

పెగడపల్లి మండల తాసిల్దార్ బి రవీందర్ బాధ్యతలు స్వీకరించారు గతంలో పనిచేసిన తాసిల్దార్ శ్రీనివాస్ మెట్ పల్లి బదిలీ కాగా ఆయన స్థానంలో మంగళవారం తాసిల్దార్ రవీందర్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సిబ్బంది అభినందనలు తెలిపారు.

తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్లు
జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

సూర్య జగిత్యాల

టోకెన్ సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బతుకమ్మ ఆడుకుంటూ నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత ఎన్నేళ్ల నుంచి నిరసన ధర్నాలు దీక్షలు చేపట్టినప్పటికీ గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తుందని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మ్యాని ఫెస్టోలో పెట్టిన రూ. 10,000 వేతనము చెల్లించే విధంగా జివో తీసి వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. కోడిగ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేసే విధముగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోవడం లేనిదాని మెను చార్జీలు రూ. 25 లకు పెంచా లని అదేవిధంగా గ్యాసు, వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చేయాలని కోరారు. వంట కోడిగ్రుడ్లు, రాగి జావ, అల్పా హారము 5 నెలల నుండి పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మి కులు సిఐటియు నాయకులు సుధారి రాములు, ఎండి ముక్రం, హను మంతు, వెన్న మహేష్, దేవదాస్, కిరణ్ కుమార్, సరస్వతి, శారద, లక్ష్మి, జమున పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శం

సూర్య కోరుట్ల టౌన్

చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శమని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణములోని పాత మున్సిపల్ ప్రక్కన గల చాకలి ఐలమ్మ విగ్రహనికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం రజాకార్ల ధమనకాండకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. అలాగే ఎందరో వీరులు ప్రాణత్యాగం చేశారన్నారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్యఅనిల్, కౌన్సిలర్స్, రజక కుల సంఘం అధ్యక్షులు నిమ్మల వెంకటనర్సయ్య, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుని కలిసిన ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్

సూర్య జగిత్యాల

ఇటీవల నూతనంగా ఎన్నికైన టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మంగళవారం నాడు జిల్లాకు చెందిన ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు, సూడా ఛైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా వారి వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వైద్యాధికారి జైపాల్ రెడ్డి

సూర్య జగిత్యాల అర్బన్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని వైద్య అధికారి జైపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పనపేటలో వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల కు వైద్య పరీక్ష నిర్వహించి అవస రమైన వారికి టెస్టులు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వాతి, పి హెచ్ సి పరిధి లోని వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం దోమల నివారణకు నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారు.

చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శం

సూర్య కొడిమ్యాల

చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శవని ఆమెను స్ఫూర్తిగా తీసు కొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోనీ అంగడి బజార్లో మంగళవారం మండల రజక సంఘం అధ్యక్షులు ఒడ్నాల సాగర్ ఆధ్వర్యంలో ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగా రావు, పీసీసీ కార్యవర్గ సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివెరి నారయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సామల లక్ష్మణ్, సినియర్ నాయకులు గడ్డమీది గంగయ్య, రజక సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

జిల్లా ఎస్పి ని కలిసిన రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు

సూర్యరాయికల్

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను రాయికల్ ప్రెస్‌క్లబ్ జేఏసీ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో సమాజంలో జరుగుతున్న పలు అసాంఘిక కార్యకలాపాలు,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన,రక్షణ చట్టాలు వంటి అంశాలపై విద్యార్థిని,విద్యార్థులకు, యువతి,యువకులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న సదస్సుకు ఎస్పీనీ హాజరవ్వాలని కోరడం జరిగిందనీ రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తెలిపారు.ఇట్టి అవగాహన సదస్సు అంశాలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించారని,వినాయక నిమజ్జనం అనంతరం ఇట్టి సదస్సు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ జేఏసీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,బొంగొని శ్రీనివాస్,కార్య వర్గ సభ్యులు కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్,రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ సాయిరామ దేవాలయంలో ఈనెల 16న పూజా సామాగ్రికి వేలంపాట

సూర్య -కోరుట్ల

కోరుట్ల పట్టణంలో ని శ్రీ సాయిరామ దేవాలయంలో ఈనెల 16 సోమవారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, పూలు ,పూల దండలు, కొబ్బరికాయ ముక్కలు ప్రోగు చేసుకొనుటకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంత రెడ్డి తెలిపారు. ఆసక్తిగల వారు ఇట్టి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

పెద్దపల్లి
బుధవారం 11 సెప్టెంబర్ 2024

పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రత్యేకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్స సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఐలమ్మ మహి ళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహి స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు,జిల్లా అధికారులు, బి.సి.కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా పూజలు అందుకుంటున్న గణనాథుడు

- ఊషన్నపల్లిలో 101 నైవేద్యాలతో ప్రత్యేక పూజలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో వాడ వాడల ఏర్పాటు చేసిన సుమారు 117 మండపాల వద్ద గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. వాడ వాడనా ఎక్కడ చూసినా వినాయక మంట పాలు, మారుమ్రోగుతున్న మైకు లు, అన్నదాన ఏర్పాట్లు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని మంటపం వద్ద స్థానిక తిరుమల తిరుపతి శ్రీవారి సేవకులు 101 తీపి పిండి వంటలతో విగ్నేశ్వర స్వాముల వారికి నైవేద్యాలు సమ ర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా దంపతుల పూజ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వ దించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో ఎన్నడు లేని విధంగా విజ్ఞేశ్వర స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, అన్నదాన కార్య క్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

సూర్య జూలపల్లి

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. మంగ ళవారం జూలపల్లి, పెద్దాపూర్ గ్రామ పంచాయతీలను ఎంపీఓ వెన్నపురెడ్డి అనిల్ రెడ్డితో కలిసి సందర్శించి గ్రామాల్లో పారిశుధ్య పనుల ను పరిశీలించారు. ప్రతి రోజూ రహదారులు, మురుగు కాలువలను శు భ్రం చేయాలని, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ చెత్త సేకరించాలని సూచించారు. పంచాయతీ పారిశుద్ధ కార్మికులు బ్లౌజులు, షూలు విధిగా ధరించి పారిశు ద్ధ పనులు చేయాలని సూచించారు. గ్రామాల్లో అన్ని వీధుల్లో మురుగు కాలువలను శుభ్రం చేస్తూ తిరిగి పది రోజుల్లోగా శుభ్రపరిచేలా ప్రణా ళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ పనుల వివరాలను ప్రత్యేక రిజిస్టరులో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మండలానికి విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్యను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి, సూపరిండెంట్ వాణిశ్రీ, కార్యాలయ సిబ్బంది తదితరులు స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఖజాముజీబోద్దిన్,తీగల సతీష్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా కందుల

సూర్య ఓదెల

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రైతు సమ న్వయ సమితి జిల్లా డైరెక్టర్ కందుల సదాశివ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షు లు చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సదాశివ మా ట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చీమ శ్రీనివాస్, గుండేటి ఐల య్య యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 2001 నుండి తెలంగాణ ఉద్య మంలో రాష్ట్రం ఏర్పడే వరకు తన వంతుగా పోరాటం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఇటీవల బాధ్య తలు స్వీకరించిన ఎస్ వెంకటేష్‌ను కాంగ్రెస్ యువ నాయకులు మంగళవారం కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండిల్ల ప్రశాంత్, యూత్ నాయకులు పోలు దాసరి రాజు, పిడుగు మహేష్, కొండిల్ల శ్రావణ్ ,దాసరి నాగరాజు తదితరులు ఉన్నారు.

సామాజిక వివక్షపై పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ

సూర్య మంథని

సామాజిక వివక్షపై పోరాడిన యోధురాలు, తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, స్వరాష్ట్ర సాధన స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు మంథని రజక సంఘం నాయకులు మంగళవారం వేరువేరుగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంథనిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రజక సంఘం నేతలు సైతం ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాటాలు అందరికీ స్ఫూర్తిదా యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, పట్టణాధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నేతలు వేముల లక్ష్మయ్య, మంథని లక్ష్మణ్, గొబ్బూరి వంశీ, అడిచర్ల సమ్మయ్య, ఆసిఫ్ ఖాన్, మల్లయ్య,రాజు, రజక సంఘం నేతలు పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొల్లూరి సమ్మయ్య, చంద్రగిరి లింగయ్య, కొండపర్తి బాపు, శంకర్ పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండండి ఉద్యోగం కాపాడుకోండి

సూర్య సెంటినరీ కాలనీ

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎంవి టిసిలో 48 రోజుల శిక్షణ పూర్తయిన డిపెండెంట్లకు మంగళవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వ హించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధా న్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతు న్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వై జర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్ర మత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయ డానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావా లని కోరారు. చెడు అలవా ట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీని యర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభి, వృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, పి.ఎ. రహన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై అవగాహన

సూర్య-పెద్దపల్లి టౌన్

రామగుండం సి.పి ఆదేశాల మేరకు పెద్దపెల్లి, రంగపల్లి లోని మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహిం చారు. అందులో భాగంగా షీ టీం ఇన్చార్జి ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 63039 23700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతు న్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు మరియు ఆకతా యిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహాలత, సురేష్ తో పాటు భరోసా టీమ్ వారు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి & ఫారెస్ట్ అధికారుల పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

సూర్య, సెంటినరీ కాలనీ

పెద్దపల్లి జిల్లా లోని ఆర్ అండ్ బి &ఫారెస్ట్ అధికారుల పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తెలిపారు. సెంటినరీ కాలనీ-కలవచర్ల నుండి లద్నాపూర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం జరుగుతుందని, దీనిలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న చెట్లను కొడుతున్నారని, వేప చెట్లు ఇంకా వేరే చెట్లను కొట్టి వాళ్ళే తీసుకెళ్తున్నారని తెలిపారు.అసలు ఇవి ఎక్కడికి తీసుకెళ్తున్నారు.ఏం చేస్తున్నారు అని ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.చెత్త చెదారం పేరుకు పోయి రోడ్డుపై విడిచి వెళ్తున్నారని, ఒక పక్క వ్యాధులు, మరోవైపు చెత్త పట్టించుకునే అధికారులే లేరని, అధికారులను ప్రశ్నిస్తే మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటున్నారని తెలిపారు. దీనిపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేస్తాం

సూర్య మంథని

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అర్హులైన రైతులందరికీ రెండు లక్ష ల రూపాయల రుణమాఫీ వర్తింప చేస్తామని కిసాన్ సెల్ జిల్లా అధ్య క్షులు ముస్కుల సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు లక్షల రుణమాఫీ కానీ రైతుల లిస్ట్ సేకరించి వారికీ కూడా రుణ మాఫీ అయ్యేలా బ్యాంకు మేనేజర్లు మరియు మంథని ఏ డి ఏ అధికారిని అంజనిని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో కిసాన్ సెల్ మంథని మండల అధ్యక్షులు అర్థం సదా నందం యాదవ్, మరియు కిసాన్ సెల్ ఎక్లాస్ పూర్ గ్రామశాఖ అధ్యక్షులు నాంఎ ల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోకల మల్లేష్, దండి గా సమ్మయ్య, నాగుల రాజయ్య, పర్శవేనా మోహన్ జంగమ సదవాలి, రాధా రపు నితీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్ వెంకటేష్ ను బిఆర్ఎస్ యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ని సన్మానించిన వారిలో కాల్వ శ్రీరాంపూర్ బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు నూనెటి కుమార్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పెంట రవి యాదవ్, పందిళ్ళ గ్రామ శాఖ యువత అధ్యక్షుడు దర్మల రవి, తాత సాయి, ఓడ్నాల అజయ్ తదితరుడు పాల్గొన్నారు.

జాబ్ మేళాలతో యువత ఉద్యోగావకాశాలు పొందాలి

- మెగా జాబ్ మేళాకు మునుపెన్నడు లేని విధంగా విశేష స్పందన
- హాజరైన వేలాది మంది నిరుద్యోగులు
- ఎమ్మెల్సీగా గెలిస్తే యువతకు స్కిల్ నాలెడ్జి సెంటర్తో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- పట్టభద్రుల ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి
- అవార్డులతో సత్తా చాటుతున్న ముస్తాక్ అలీ
- లక్ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు
- లక్ష్ ఫౌండేషన్ చైర్మన్ గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాక్ అలీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా లక్ష్ ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాక్ అలీ ముందుకు సాగుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్. బి. అంబేద్కర్ స్టేడియంలో సెప్టెంబర్ 10న లక్ష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "రోజ్ గార్ కరీంనగర్" పేరిట నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగులు హాజరుకాగా 50కి పైగా కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి వేలది మందికి పైగా యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించాయి. ప్రధానంగా మహిలళకు వర్క్ఫ్రం హెం ఉద్యోగాలు కూడా కల్పించారు. రానున్న కరీంనగర్ నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నేపథ్యంలో గెలిచాక అది చేస్తా ..ఇది చేస్తా అని చెప్పడం సరికాదని మనం ఎంటో ముందే పట్టభద్రులకు తెలిసి విధంగా కనివిని ఎరుగని రితిలో ఒకే రోజు 50 కంపెనీలు తీసుకొచ్చి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించామని, త్వరలోనే అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రల్లో మెగా జాబ్ మేళాలు పెట్టి నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు కల్పిండమే లక్ష్యంగా లక్ష్ పాండేషన్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

వివిధ అంశాల గురించి లక్ష్ ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాక్ అలీ మాటల్లో....

మెగా జాబ్ మేళా నిర్వహించానికి ముఖ్య ఉద్దేశం లక్ష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నతంగా ఎదిగారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలవడానికి చాల మంది చాల చెప్పారు. అవన్ని ఎమ్మెల్సీగా గెలిచాక వారు చెప్పిన వాటిలో 20శాతం హామీలు కూడా అమలు చేయలేకపోయారు. నేను అలా కాదు ఎమ్మెల్సీగా పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడే పట్టభద్రులకు ఎమైన చేయాలని ఆలోచనతోనే పట్టభద్రుల్లో చాల మంది నిరుద్యో గులు ఉన్నారు. వారిజీవితాల్లో ముందుగా వెలుగు లు నింపాలనే ఉద్దేశ్యంతోనే ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశాం. విశేష స్పందన రావడం సంతోష ంగా ఉంది. ఇదే స్ఫూర్తితో నిజామాబాద్, సిద్దిపేట, ఆదిలాబాద్ లో కూడా మేగా జాబ్ మేళాలు నిర్వహిస్తాం వేలాది మంది నిరుద్యో గులకు ఉద్యోగవకాశాలు కల్పిస్తాం. నేను మాటల మనిషిని కాదు.. చేతల్లో చూపిస్తా.

డా.ఎండి ముస్తాక్ అలీ గురించి...

మా తండ్రి మహ్మద్ షాకత్ ఆలీ తల్లి హాజర్ హన్నీసా బేగంకు ఆగస్టు 19, 1992లో జన్మించాను. ప్రాథమిక విద్యను వాణినికేతన్, విండ్యావని పాఠశాల చదవుకున్నాను. ఇంటర్ నారాయణలో ఇంజనీరింగ్ జేఎన్టీయూహెచ్(ఎన్సీ ఐటీ) బీటెక్, ఎంటెక్ పూర్తి చేశాను. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ శాస్త్ర పట్టాపొందాను.

లక్ష్ ఫౌండేషన్ గూర్చి...

2021లో సమాజ సేవ చేయాలనే ఆలోచనతో 2021లో లక్ష్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాం. స్థాపించిన ఏడాదిలోనే పేదలకు బెడ్షీట్ల పంపిణీ, ప్రతి ఏడాది ప్రతి తరగతికి ముగ్గురికి ఉచితంగా విద్యను అందిస్తున్నాం. ప్రతి ఏడాది సుమారు 50 మందికి ఉచిత విద్య అందిస్తున్నారు. అన్నదానాలు చేశాం. పేదలకు "సామాజిక సేవచేయడం సంతృప్తినిచ్చాయి.

విద్యారంగంలో చేసిన కృషికి అవార్డులు వచ్చాయని విన్నాం వాటి గూర్చి...

విద్యారంగంలో చేసిన విశేష కృషి సేవలకు గాను 2018-19లో దుబయిలో ఇన్నోవేషన్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్నాను. అలాగే బెస్ట్ ఎడ్యూప్రినర్ ఇయర్ అవార్డును సైతం అందుకున్నాను. 2015లో బెస్ట్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకున్నాను..ఢిల్లీలో ఎడ్యూకేషనల్ ఐకాన్ అవార్డును ఢిల్లీలో అందుకోవడంతో నా బాధ్యత మరింత పెరిగింది.

ఉద్యోగసాధనకు ఉద్యోగార్థులకు ఎలాంటి నైపుణ్యాలుండాలి...

కేవలం సబ్జెక్టు పరిజ్ఞానం ఉంటే సరిపోదు.. లోకజ్ఞానంతో పాటు కొన్ని నైపుణ్యాలూ అవసరం. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికపరమైన నైపుణ్యా లేకపోతే కెరీర్లో ఒక్క అడుగు కూడా ముందు కెళ్లలేం. మార్పులకను గుణంగా కొత్త కోర్సులు, టూల్స్ నేర్చుకుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలి. నిర్ణయాలు తీసుకోవడంలో చురుగ్గా వ్యవహరిస్తూ గత అనుభవాల్ని దృష్టిలో ఉంచుకొని ఆచితూచి వ్యవహరించగలిగే శైలి మేలు చేస్తుంది.నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ, ప్రతి పనినీ అందరికంటే భిన్నంగా చేయగలిగే వారికే సంస్థలు ప్రాధాన్యమిస్తుంటాయి.

ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రులకు ఎం చేస్తారు...

అందరిలా నేను మాటల మనిషిని కాదు... ఇప్పటికే ఈ జాబ్ మేళాతో ముందుకు వచ్చినప్పుడే పట్టభద్రులు అర్థం చేసుకున్నారు. నేనే మాటల మనిషిని కాదని చేతల మనిషినని .. ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సమయంలోనే వేలాది మందికి ఉద్యోగవకాశాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నాను. ఎమ్మెల్సిగా ఆశీర్వదిస్తే జిల్లా కో స్కిల్డ్ నాలెడ్జి సెంటర్ను తీసుకచ్చి ఉద్యోగార్థులకు కావాల్సిన నైపుణ్యాలను పెంపోందించి వారికి ఉద్యోగవకశాలు కల్పించడం లక్ష్యం.

మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ

-రజకులకు పెద్దన్నగా ఉంటా -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని:

తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని రాజ్ ఠాగూర్ స్మరించుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక

చాకలి ఐలమ్మ అని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. ఈ భూమి నాది.. పండించిన పంటనాది.. తీసుకెళ్లడానికి దొరెవ్వడు.. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు... అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ అని రాజ్ ఠాకూర్ గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గం లో ఉన్న రజకులకు తాను అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, రజకుల కు పెద్దన్నగా ముందుంటానని రాజ్ ఠాకూర్ భరోసా ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరే అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి.రాజు, కార్పొరేటర్ లు బొంతల రాజేష్, ఎండి.ముస్తఫా, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు, కలువల సంజీవ్, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారాపు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు మామిడి సతీష్, గడ్డం శ్రీనివాస్, జనగామ సాయిలు, వెదిర కొండయ్య, బండి లక్ష్మణ్, ఇజ్జగిరి కొమురక్క తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన ఎన్.ఎస్.యు.ఐ నాయకులు

సూర్య హుజురాబాద్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మంగళవారం ఎన్.ఎస్.యు.ఐ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి నూతన జీవసత్వాలు తమ నాయకత్వంలో తీసుకొని రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, సమీర్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద లక్ష్మీ గణపతి హెూమం

సూర్య హుజురాబాద్

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిన మినీ బాలాపూర్ గణనాథుడి సన్నిధిలో వేద పండితులు శాస్త్రోక్తంగా లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగవతోత్తములు నందకిషోర్, యూత్ సభ్యులు అకినపల్లి శ్రావణ్, రంజిత్, సందీప్, రాహుల్, పిల్లి తిరుపతి, సాయితేజ, సాయి, శివసాయి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళులు

సూర్య గన్నేరువరం

సాయుధ పోరాటం యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా మా గ్రామం కాసంపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని విజయ వంతం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మునిగంటి ఎల్లయ్య మునిగంటి పెద్ద లచ్చయ్య మునిగంటి కొమురయ్య మునిగంటి భూమయ్య మునిగంటి లచ్చయ్య మునిగంటి శ్రీనివాస్ మునిగంటి తిరుపతి గంగిపల్లి లచ్చయ్య ఓర గంటి పరిసరాములు ఓరాగంటి రాజేందర్ ఓరగంటి సంపత్ గంగిపల్లి శ్రీనివాస్ మునిగంటి సంతోష్ అధ్యక్షులు గంగిపల్లి ముత్తయ్య ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికీ ఆచరనీయం

సూర్య హుజురాబాద్

ప్రజల కోసం పోరాటం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆచరణీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళ వారం 39 వ చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తి, పటిమను అందరూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తోట రాజేంద్రప్రసాద్, కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, రజక సంఘ నాయకులు కొండపాక శ్రీనివాస్, నల్ల సుమన్, కొలిపాక శంకర్, రాజమౌళి, ప్రతాపరాజు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి బోడ్డు రాజు, మండల నాయకులు గరిగే రాములు, అనుదీప్, సాయి, చందు, నిమ్మటూరి సాయి కృష్ణ, తాటిపాముల రాము, ఎర్ర శ్రీధర్, ఎర్ర నాగరాజు, ఎర్రపల్లి రమేష్, కుడికాల అశోక్ పాల్గొన్నారు.

ఆక్రమణ కు గురైన సంఘ స్థలం

- మాస్థలం మాకు కావాలని తహశీల్దార్ కు వినతి పత్రం

సూర్య ముస్తాబాద్

పోతుగల్ గ్రామములోని మహిళలకు సంబంధించిన ప్రియాంక గాంధీ మహిళ సంక్షేమ సంఘం మాదిగ సభ్యులు తెలిపిన దాని ప్రకారం పోతూగల్ గ్రామములో సర్వే నంబర్ 113/3 లో ఎకరం 3 గుంటల స్థలములో 12 గుంటల స్థలాన్ని అప్పటి సర్పంచ్ వెన్నంనేని నారాయణ రావు పాఠశాల,మహిళ భవనానికి కేటాయించారు.మహిళ సంఘా భవనానికి 30 సంవత్సరాల క్రితమే నిర్మాణము జరిగాయని,ఇప్పుడు ఎంపీ బండీ సంజయ్ తమ నిధులతో భూమి పూజ చేసి ప్రారంభించారు.అట్టి కాంపౌండ్ గోడను ఇప్పుడు ప్రారంభిస్తే కబ్జా చేసిన వ్యక్తులు అడ్డుకుంటున్నారని,సరయిన న్యాయం జరగాలని ఈ విషయం పై మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందాలి

- హిట్ అండ్ రన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- హాజరైన ఎస్పీ అఖిల్ మహాజన్

సూర్య రాజన్న సిరిసిల్ల

రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. హిట్ అండ్ రన్ అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద

బాధితులు, వారి కుటుంబ సభ్యులకు నిర్ణయించిన గడువులోగా రెవెన్యూ, పోలీస్ అధికారుల నివేదిక ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ. రెండు లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు కోర్టు గైడ్లైన్స్ ప్రకారం కేసుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, డీఎం హెచ్ఓ వసంత రావు,డీటీఓ లక్ష్మణ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఘన్ శ్యామ్ ఓజా పాల్గొన్నారు.

సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో సంబరాలు, చీరల ఉత్పత్తికి త్వరలో ఆర్డర్లు

సూర్య సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయడంతో కార్మిక క్షేత్రంలో వర్షాతిరేకాలు వెలువతాయి.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాలతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లాలో సంబరాలు నిర్వహించారు. 8 నెలలుగా ఉపాధి లేక తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాగా సిరిసిల్లలో కార్మిక లోకం హర్షం వ్యక్తం చేసింది.సిరిసిల్ల పట్టణం లోని నేతన్న చౌరస్తా వద్ద వస్త్ర పరిశ్రమ యాజమాన్యంతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల,పొన్నం ప్రభాకర్,ఆది శ్రీనివాస్,కేకే.మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు బాలభిషేక నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు నిన్న

జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని అన్నారు. కార్మికులకు సంవత్సరం పని కల్పించే దిశగా కోటి 30 లక్షల చీరల ఆర్డర్ ను ఇవ్వనున్నట్లు ప్రకటించారని తెలిపారు.తామంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూడ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,చేనేత సెల్ విభాగం అధ్యక్షుడు గోనె ఎల్లప్ప,పట్టణ మహిళా అధ్యక్షురాలు వెలుముల స్వరూప,జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, లక్ష్మీనారాయణ,పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడెపు భాస్కర్,గోవింద రవి,మండల సత్యం,వెళ్లండి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడానికి హర్షిస్తూ సిరిసిల్ల అసెంబ్లీ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ చేఎట్టారు.సిరిసిల్ల బివైనగర్ జండా చౌరస్తా నుండి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్మికులను మమ్మల్ని ఆదుకుంటున్న సీఎం ప్రభుత్వానికి తామంతా రుణపడి ఉంటామని ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్,అశోక్ తెలిపారు. 8 నెలలుగా ఉపాధి లేక ఇబ్బందుల్లో ఉన్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించిందని రానున్న సంవత్సరం ఉపాధి కల్పించే దిశగా మహిళా సంఘాలకు చీరల పంపిణీ శ్రీకారం చుట్టబోతుందని అన్నారు.

ఎయిడ్స్, టిబి పై అవగాహన కార్యక్రమం

సూర్య తంగళ్ళపల్లి

చిన్న లింగాపూర్ గ్రామం అంబేద్కర్ భవనంలో పద్మపాని సొసైటీ ఆధ్వ ర్యంలో యూత్ మీటింగ్ లో ఐసిటిసి కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ ప్రియాంక మాట్లాడుతూ 40 మంది సభ్యులకు ఎయిడ్స్,టిబి,సుఖ వ్యాధుల లక్షణాలు వాటి నివారణ మార్గాలపై అవగాహన కల్పించామని తెలిపారు.ఈ కార్య క్రమంలో యూత్ అధ్యక్షులు సుమన్,ఉపాధ్యక్షులు అంతడుపుల శంకర్, క్యాషియర్ శ్యాగ సురేష్,యాదగిరి,రవీందర్, దేవయ్య,మహేష్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తడగొండలో హెల్త్ క్యాంప్ డాక్టర్ రేణుక ఆధ్వర్యంలో

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో అంబేద్కర్ భవనం వద్ద మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించిన డాక్టర్ రేణుక. గ్రామంలో 64 మందికి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి జ్వరం ,సాధారణ జరం నలుగురికి ,మలేరియా ముగ్గురికి ఉన్నట్లు తెలిపారు. వారికి మందులను పంపిణీ చేశారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా చేసుకొని వేడి నీటిని వడబోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేణుక, సూపర్వైజర్ శశి కుమార్, ఏఎన్ఎం వసంత నాయకులు చేపూరి కనకయ్య, ఆశా వర్కర్లు సునీత, అనసూయ తదితరులు ఉన్నారు.

ప్రవేట్ పాఠశాలలో ఫీజు వివరాలు నోటీస్ బోర్డులో తెలపాలి

సూర్య సిరిసిల్ల టౌన్

ప్రవేట్ విద్యా పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో తెలియజేయాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.రవి గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో నోటీస్ బోర్డులో ఫీజు వివరాలు తెలియజేయాలని,ప్రైవేట్ యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఎన్ని సార్లు చెప్పినా పాఠశాల యజమాన్యాలు పట్టించుకోవడం లేదని తరగతి ప్రకారంగా ఫీజు వివరాలను నోటీసు బోర్డులో తెలియజేయాలని డీఈవో దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అని అన్నారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,కోడం వెంకటేష్, శ్రీనివాస్,కొలనూరు కరుణాకర్,సంపత్,వినయ్ పాల్గొన్నారు.

గణనాథుడిని దర్శించుకున్న బీఆరెస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి

సూర్య వేములవాడ

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాథుడిని బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు ఏనుగు మనోహర్ రెడ్డి మంగ ళవారం దర్శించుకున్నారు. వారి వెంట యాదగిరి ప్రసాద్ రావు,కౌన్సిలర్ గోలి మహేష్,మాజీ కౌన్సిలర్ గన్నమనేని రామా రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నియోజక వర్గ యూత్ ఇంచార్జి ఈర్ల పెల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మైలారపు రాము,ప్రేమ్ చారీ, శేఖర్, మహేష్,పిల్లి శ్రీనివాస్, విజయ్ యాదవ్,కాసర్ల శ్రీనివాస్ ఉన్నారు.

రైతుల సమాచారంతో జాతీయ పక్షిని రక్షించిన ఫారెస్ట్ అధికారులు

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండల కేంద్రంలోని పంట పొలాల్లో అనారోగ్యంతో మంగళవారం నెమలి దర్శనం ఇచ్చింది. దీంతో స్థానిక రైతులు ఫారెస్టు అధి కారులకు సమాచారం ఇవ్వగా మండల బీట్ ఆఫీసర్ అనిత తన సిబ్బందితో కలిసి జాతీయ పక్షి నెమలిని చికిత్స నిమిత్తంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయం హెడ్ క్వాంర్స్ తరలించామని తెలిపారు. జనవాసంలోకి పంట పొలాల్లోకి వస్తే హింసించకుండా సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన గ్రామస్తులు గుంటి శంకర్, బొజ్జ ప్రభాకర్, దాసరి సుధాకర్, లింగంపల్లి నారాయణ, యాదగిరిలను ఫారెస్ట్ అధికారులు అభినందించారు.

తెలంగాణ మహిళా శక్తికి ప్రతీక - చాకలి ఐలమ్మ

సూర్య గంభీరావుపేట

భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగు వ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన సాయుధ పోరాట యోదురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని మాజి జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్య గౌడ్ మండలకాంగ్రెస్, బీజేపీ పార్టీల అధ్యక్షులు హమీద్ గంట అశోక్‌లు అన్నారు. మంగళవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల రజక సంఘం ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలకు ముఖ్యం అతితులుగా హాజరయ్యారు. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ప్రాణాలను కూడా లెక్కచేయకుండా తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ ధైర్య సాహసాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమం లో మాజి ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి మండల రజక సంఘం సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- నర్మాలలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భూమి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని కొనియాడారు. మహిళా శక్తికి ప్రతీక ఐలమ్మ అని పేర్కొన్నారు. ఓరగంటి నర్సింలు ఓరగంటి శ్రీనివాస్ అల్వల రాజు శ్రీనివాస్ ఓరగంటి రవి మిద్దె సత్యనారాయణ రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత ఫలితాలను సాదించాలి

- జిల్లా విద్యాధికారి రమేష్

సూర్య గంభీరావుపేట

విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి రమేష్ సూచించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోని ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు 100% ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమ బూస లక్ష్మణ్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వాణినికేతన్ ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రం

సూర్య ఇల్లంతకుంట

మండలకేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్ ఉపాధ్యాయుడుగా ముస్కానీపేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి కి శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తి శిఖరం ఎన్ టి ఆర్ అనే అంశం పై హైదరాబాద్ లో నిర్వహించిన కవితం పోటీలలో కవితం వ్రాసి అత్యుత్తమ కళను కనబర్చడం తో ప్రశంస పత్రం అందజేసినట్లు తిరుపతి తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని కవితా కథలతో వ్రాస్తూ ముందుకు సాగుతానని ఆశాభావం వ్యక్తం చేయగా,ఈ సందర్భంగా వాణినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్ రెడ్డి శాలువా తో సత్కరించారు. ఉధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

వద్దంటే వర్షం...అపార నష్టం..!!

-పెరిగిన పెట్టుబడులు.. తగ్గనున్న దిగుమతి.

- పత్తి పంటకు తీవ్ర నష్టం

-ప్రభుత్వ మద్దతు ధర పై రైతన్నల ఆశలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

ఈ ఏడాది వర్షాకాలం మొదట్లో కొంత వర్షాలు ఎడమొఖం, పెడ ముఖం పెట్టినప్పటికీ మళ్ళీ ఎడతెరిపిలేని వర్షాలతో రైతాంగం అదనపు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోతామని అన్నదాతలు వద్దురో నాయన ఈ వర్షాలు అనే రీతిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు అన్నదాతలను కుంగదీస్తున్నాయి. ఈ సీజన్ లో గత నెల రోజుల నుండి మొదలుకొని కురుస్తున్న వర్షాలు మండలంలోని ఆయా గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పత్తి చేనులో పూత, కాయలు, మొగ్గ రాలడంతో పాటు పత్తి చేను ఎరుపుగా పడి కృంగిపోతుంది.

అధిక వర్షాలతో వరి పంటలు ఏపుగా పెరగడంతో దోమపోటు వచ్చి దిగుమతి తగ్గుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో ముఖ్యంగా పత్తి,వరి, మొక్కజొన్న, పసుపు పంటలు సాగు చేసిన అన్నదాతలకు అధిక పెట్టుబడులు పెట్టవలసి వచ్చింది. ప్రభుత్వం ప్రత్యేకమైన గిట్టు బాటు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసి ఆదుకుంటేనే అప్పుల బారి నుండి బయటపడతామని పలువురు అన్నదాతలు పేర్కొంటున్నారు.

- పెరిగిన పెట్టుబడి

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 13 వేల 507 మంది రైతులు సుమారు 33 వేల 16 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తారు. అందులో సుమారు 18వేల 546 ఎకరాల్లో వరి సాగు చేశారు.కాగా ఈ యేడాది ఎన్నడూ లేని విధంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు నష్ట పోయే ప్రమాదం పొంచి ఉంది. ఎకరాకు పదివేలకు పైగా అదనపు ఖర్చు చేసినప్పటికీ 5 నుండి 6 కింటల్ దాన్యం దిగుమతి తక్కువ వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సన్న రకాల వరి ధాన్యానికి కనీసం అదనంగా వెయ్యి రూపాయల మద్దతు ప్రకటించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

క్వింటాలుకు ఒక వెయ్యి బోనస్ ప్రకటించాలి.

-ముస్కు అనంతరెడ్డి రైతు.

ఈ ఏడాది సన్న రకాలను అధికంగా సాగు చేసాము .ఈ ఏడాది తీవ్ర వర్షాలతో పెట్టుబడులు బాగా పెరిగాయి. ప్రభుత్వం స్పందించి ప్రతి క్వింటాలుకు రూ ఒక వెయ్యి బోనస్ ప్రకటించి కొనుగోలు చేసి ప్రభుత్వం అన్నదాతలను ఆదుకోవాలి.

పత్తి పంటతో తీవ్ర నష్టం.

-ముష్కే రవి, రైతు.

ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తిమంటలు నేలకొరిగి, పూత, కాయలు రాలిపోతున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా మందులు పిచికారి చేస్తున్నాము. పత్తి పంటకు ప్రభుత్వం ప్రత్యేక మద్దతు ధర ప్రకటించి ఆదుకోవాలి.

కరీంనగర్ డైరీ నుండి వెలువడుతున్న వాయు, జల కాలుష్యం

- నియంత్రించాలని డివిజన్ ప్రజల ధర్నా

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గత దశాబ్ద కాలం నుండి కరీంనగర్ డైరీ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు దాని పరిసర ప్రాంతాల్లోని భూమిలో కలువడం వల్ల భూగర్భ జలాలు తీవ్రంగా కలుషితం కావడం తద్వారా ఆరోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు వస్తున్నాయి. వాటిని నియంత్రించాలని డివిజన్ ప్రజలు అధికా రులను వేడుకుంటున్నారు. కరీంనగర్ పట్టణం 16 డివిజన్ లో గల కరీంనగర్ డైరీ నుంచి వెలువడుతున్న వ్యర్థాల వలన ఇంటి లోని వంట సామాన్లు, గేట్లు సైతం "తీవ్రంగా దెబ్బ తింటు న్నాయి. ఈ కాలుష్యం కారణంగా ఆ ప్రాంత ంలోని బోరు నీళ్ల యొక్క టి.డి.ఎస్ 2000గా (ప్రమాద స్థాయిలో) ఉంది. బోరు నీళ్లు తాగునీటి అవసరానికి వాడుకోవడానికి ఏమాత్రం అనువుగా లేవు. డైరీ నుంచి వెలువడే వ్యర్థాల నుండి విపరీతమైన దుర్వాసన వెలువడుతుంది. ఆ దుర్వాసన పద్మానగర్ మొదలుకొని దాదాపు రెండవ టౌన్ పోలీసు స్టేషన్ వరకు వ్యాపించి, జనాలకు శ్వాస తీసుకోవడం కూడా కష్టమ వుతున్నది. పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా డైరీ చిమ్నీ నుండి దట్టమైన పొగలు వస్తున్నాయి, ఆ పోగ నుండి వెలువడిన బూడిద గాలిలో కలిసి అన్ని దిశల్లో ప్రయాణించి ఇళ్ళ స్లాబుల పైన పేరుకు పోతున్నాయి. వాటి ద్వారా శ్వాసకోశ ఆరోగ్య సమస్యలు అస్తమా ఊపిరితిత్తుల సమస్యలు చిన్న పిల్లలలో చాలా అధికంగా వస్తున్నాయి.ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సమస్యలపై తక్షణం స్పందించి డైరీ నుంచి వెలువడే వ్యర్థాలు భూమిలో, నీటిలో, గాలిలో కలవకుండా, అలాగే డైరీ నుంచి వస్తున్న దుర్వాసనను సైతం నియంత్రించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించాలని తద్వారా, మా ఆరోగ్యాలు కాపాడాలని మా డివిజన్ తరుపున కోరుతున్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

సూర్య తంగళ్ళపల్లి

జిల్లెల్ల గ్రామ శివారులో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు తంగళ్ళపల్లి పోలీసులు,సిసిఎస్ పోలీసులు కలిసి జిల్లెల్ల గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న మూడు ఆటోలను పట్టుకొని వాటిలో ఉన్న 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని,వివిధ గ్రామాల నుండి అక్రమ రేషన్ బియ్యం కొన్న కర్రె సంతోష్,కర్రె వెంకటేష్,పర్వతం ప్రవీణ్ లు ఎక్కువ రేటుకు రేషన్ బియ్యం ను మోహిని కుంట గ్రామానికి చెందిన కనకయ్య, ఇబ్రహీం నగర్ గ్రామానికి చెందిన అనారసి, జిల్లెల్ల గ్రామానికి చెందిన పాండు లకు అమ్ముతున్నారని,రేషన్ బియ్యం అమ్మిన,కొన్న మొత్తం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని,ఎవరైనా అక్రమంగా పిడిఎస్ బియ్యం కలిగి ఉన్న,లేదా కొన్న ఫోన్ ద్వారా సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని,మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తంగళ్ళపల్లి ఎస్సై డి సుధాకర్ తెలిపారు.

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ బృందాల తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో గణేశ్ ఉత్సవాలు ప్రజలు శాంతియుతంగా వాతావరణంలో జరిగేలా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గణేష్ మండపాలను అధికారులు,సిబ్బంది తరచూ సందర్శించాలని,మండపాల నిర్వహకులు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే చిన్న స్పీకర్లను వినియోగించుకోనేలా అవగాహన కల్పించాల న్నారు, మండపాల్లో,శోభాయాత్ర సమయంలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని వివరించి చెప్పాలని ఆదేశించారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ముందు మంగళవారం ఉదయం గుర్తు తెలియని మగ వ్యక్తి అపస్మరక స్థితిలో పడి ఉండగా గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదిలో భద్రపరచినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయసు దాదాపు 30 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుందని గుర్తించిన వారు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో లేదా SI Peddapalli: 87126 56506, 8712656507 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

చిట్యాల (చాకలి) ఐలమ్మకు ఘన నివాళి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణ వీర వనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐలమ్మ భూ పోరాటం ద్వారా ఎంతో మంది భూమిలేని పేదలకు భూమి పంపకాలు జరిగాయని గుర్తు చేశారు. మహిళ ధైర్య సాహసాలకు ఐలమ్మ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

బొయిని శ్రీనివాస్
గ్రా॥ ముదిమాణిక్యం మం॥ చిగురుమామిడి
సెల్ నం. 9618829574

భూసేకరణ అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలి

-అంతర్గాం, రామగిరి మండలాల్లోని భూసేకరణ సమస్యల క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూర్య సెంటినరీ కాలనీ

భూ సేకరణ పై వచ్చే అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సింగరేణి, ఎన్టిపిసి భూ సేకరణ అంశంలో ఉన్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో ఎన్టిపిసి సంస్థ యాష్ పౌండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సేకరణ పై రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని, అభ్యంతరాలపై పూరిస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో సింగరేణి భూసేకరణ సంస్థ సంబంధించి పెండింగ్ ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. సింగరేణి కోసం అర్జీ-1 లో 49 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని, ఇదే గ్రామంలో ఉన్న 269ఎకరాల ప్రభుత్వ సింగరేణికు లిజ్ ఇచ్చామని తెలిపారు. ఈ భూముల్లో పొజిషన్‌లో ఉంటూ సాగు చేసుకుంటున్నట్లు కొందరు రైతులు అందించిన దరఖాస్తుల మేరకు ఎంజాయ్మెంట్ సర్వేను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఎంజాయ్మెంట్ సర్వే క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా నిర్వహించి వాటి ఫలితాలు నోటీసు బోర్డుపై అతికించాలని, దానిపై కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమ నాయక్, అంతర్గం తహసీల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సుమారు 2791 గణేష్ విగ్రహాల ఏర్పాటు

- మండపాలన్నింటిని జియో ట్యాగ్ - పెట్రోలింగ్ తో నిరంతర పర్యవేక్షణ - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జిల్లాలో సుమారు 2791 గణేష్ విగ్రహాల ఏర్పాటు కాగా, మండపాలన్నింటిని జియో ట్యాగ్ అనుసంధానించి పెట్రోలింగ్‌తో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామ ని అన్నారు. గణేష్ మండపాల అనుమతులను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే సూచించిన జిల్లా పోలీసులు అందుకు అనుగుణంగా ప్రతి మండపం యొక్క సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్ తో అందుబాటులోకి తీసుకువచ్చేలా పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు ఎస్పి వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 2791 వరకు ఈ సంవత్సరం వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. వీటన్నింటికి ఇప్పటికే జియో ట్యాగ్ చేయటం జరిగిందనీ జియో ట్యాగ్ చేసిన మండపాలను క్లిక్ చేస్తే మండపానికి సంబందించిన పూర్తి వివరాలు అందులో కనిపించేలా చర్యలు చేపట్టామన్నారు. ఆ మండపం వద్దకు ఎలా వెళ్లాలి, ఏదైనా జరిగినప్పుడు త్వరగా ఆ ప్రాంతానికి చేరుకోవాలి అనేది సైతం మ్యాప్ తో సహా కనిపించే విధంగా గూగుల్ మ్యాప్‌తో యాప్‌ను అనుసంధానించామని, ఏ మండపం వద్దనైనా ఘర్షణ జరిగినట్లుగా సమాచారం వస్తే ఆ మండపం అడ్రస్ వెతకావాల్సిన అవసరం లేకుండా జియో ట్యాగింగ్ ద్వారా కేవలం 5 నుండి 10 నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకోవడం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌ల పెట్రోలింగ్ వాహనాలు, బ్లూ కోట్స్ వాహనాలతో రాత్రి, పగలు గణేష్ మండపాలతో పాటు అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ వివరించారు. జిల్లాలో నవరాత్రుల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రతి మండపం వద్ద విధిగా సిసి కెమెరాలు అమర్చుకునే విధంగా మండపాల నిర్వాహకులలో అవగాహన కల్పించామని అన్నారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని, గణేష్ నవరాత్రులు, నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం లాంటి సమాచారాన్ని బాధ్యత కలిగిన పౌరులుగా పోలీసులకు తెలియపర్చాలని ఎస్పీ కోరారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో "సహస్ర వడ"

సూర్య కోరుట్ల టౌన్

పట్టణంలోని బస్టాండ్‌రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో "సహస్ర వడ" పూజ, మంగళ గౌరీ పూజా కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన ఠాకూర్ జితేందర్ సింగ్-కవిత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో ఈఓ ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి.నర్సయ్య, ఆలయ పూజారి ఉద్దంటి శ్రీకాంత్, శ్యాం సుందర్, శ్రీధర్, టెంపుల్ మాజీ చైర్మన్ గుంటుక జ్ఞానేశ్వర్, అన్నం హరీశ్,గాండ్లోజి రాజయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

బి జె పి లో చేరిన కాంగ్రెస్ నాయకులు

సూర్య జీర్పూర్

బీర్పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకుటాల రాజేశం-లక్ష్మి,శ్రీజ, వేముల రమేష్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా భోగ శ్రావణి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాత పద్మ రమేష్, బీర్పూర్ మాజీ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మణ్, మెరుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడుని కలిసిన గౌడ సంఘం నేతలు

సూర్య గంభీరావుపేట

టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మంగళవారం ఆయన నివాసంలో రాష్ట్ర గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర గౌడ హాస్టల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, పులి లక్ష్మీపతి గౌడ్, రాష్ట్ర కల్లు గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కామారెడ్డి హన్మాండ్లు గౌడ్, టి.బిక్షపతి గౌడ్, గంభీరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు బంగ్లా రాజుగౌడ్, సాయబుగారి లక్ష్మణ్ గౌడ్, గోపగారి లక్ష్మి నారాయణ గౌడ్, తాళ్ల బాలగౌడ్ లు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

సూర్య కోనరావుపేట

అనారోగ్య సమస్యలతో భాధపడుతూ ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనరావుపేట మండలం శివంగలపల్లెలో చోటుచేసుకుంది. ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శివంగల పల్లె గ్రామానికి చెందిన మక్కపల్లి పోచయ్య(80) వెన్ను పూస,కిడ్నీ సంబంధిత వ్యాధులతో సంవత్సరం కాలంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఉరేసుకుని చనిపోయాడు. మృతుని కుమారుడు మక్కపల్లి పర్శరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ప్రభుత్వ విప్

సూర్య వేములవాడ

తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా నూతనంగా నియామకం కాబడిన మహేష్ కుమార్ గౌడ్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ఆది శ్రీనివాస్ పూల బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

-నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య రాజన్న సిరిసిల్ల

చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

సూర్య ముస్తాబాద్

మండల రాజక సంఘం అధ్యక్షులు పుల్లురు శ్రీనివాస్ ఆధ్వర్యములో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి మండల ప్రజా ప్రతినిధులు పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమములో రజక సంఘం మండల అధ్యక్షులు పుల్లురు శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,గజ్జెల రాజు,శ్రీనివాస్,ఆక్కరాజు పర్శరాములు,సుద్దాల దేవయ్య,తలారి నరసింహులు,కోలా కృష్ణ,బాను,శరయ్య, దిటి బాలయ్య,ఆకారం శ్రీనివాస్,మాచర్ల బాలయ్య,రాజు,సుంచు మల్లయ్య,రంజాన్ రాజలింగం,రజక సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

- ఆరుగురు అరెస్ట్

సూర్య-పెద్దపల్లి రూరల్

మండలంలోని రాఘవ పూర్ శివారు ప్రాంతంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్ద పల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ మరియు సిబ్బందితో పేకాట స్థావరం పై దాడి చేశారు. ఈ దాడిలో 5030 రూపాయల నగదు, 06 మొబైల్‌లు, స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, తదుపరి విచారణ నిమిత్తం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

నేటి నుండీ గాలిపల్లిలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు

సూర్య ఇల్లంతకుంట

నేటి నుండీ (బుధవారం, గురువారం)మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్ జి ఎఫ్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు చైర్మన్, ఎం ఇ ఓ బన్నాజీ, కన్వీనర్ సి హెచ్. సంపత్ రావు లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. 11న బుధవారం క్రీడపోటీలకు అండర్ 14,అండర్ 17.బాలురకు,12 న గురువారం బాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించి, ఎంపిక చేయబడుతారన్నారు. విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు, టిఫిన్ బాక్స్ లు తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఉదయం 9 గంటల వరకు వుండాలన్నారు.

హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన రాజేందర్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ హెచ్చరిక

సూర్య కరీంనగర్ ప్రతినిధి

హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత వెలిచాల రాజేంద్ర రావు తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని లేకుంటే రాజేందర్రావును కరీంనగర్లో అడుగడుగున హిందూ సమాజం బుద్ధి చెప్పాల్సి వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ హెచ్చరించారు. మంగళవారం రమేష్ ఒక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. నవరాత్రులలో నిష్ఠ నిబద్ధతతో భక్తిశ్రద్ధలతో ఆదిదేవుడైన గణపతి మాలలు వేసి పూజలు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ హిందూ సమాజానికి పిలుపునిస్తే రాజేంద్ర రావు కేంద్ర మంత్రి వ్యాఖ్యలను హేళన చేస్తూ హిందూ సమాజానికి వ్యతిరేకంగాహిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడడం ఖండించారు. కరీంనగర్ పేరు మార్చాలన్నప్పుడే జిల్లా ప్రజలకు నీ తెలివి తేటతెల్లమైందని విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం లేదా ఎమ్మెల్సీ సీటు కోసం రాజేంద్ర రావు పదవీకాంక్షతో ఊబలాటపడు తున్నారని స్పష్టంగా అర్థం అవుతుం దన్నారు. పెరాచూట్ లీడర్ అయినటువంటి రాజేంద్ర రావుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి లేదా ఎమ్మెల్సీ సీటు ఎలా ఇస్తారని వారి పార్టీలో నే అంతర్గత గొడవలు తారాస్థాయికి చేరుతుం డడంతో ఉనికి కోసం అధిష్టానం దృష్టిలో హీరోగా మారడం కోసం రాజేంద్ర రావు కేవలం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరాధా రమైనటువంటి పసలేని పై విమర్శలు చేస్తూ అటు ప్రజల దృష్టిలో ఇటు కాంగ్రెస్ అధిష్టానం దృష్టిలో చులకనగా మారినప్పటికీ అతని బుద్ధిమాంద్యం కారణంగా అతను తీరు మారడం లేదని ఎద్దేవా చేశారు. వినాయక నవ రాత్రుల ఉత్సవాల్లో రోజులు నిష్ఠతో ఎలాంటి చెడులకు తావివ్వకుండా మాల వేసి పూజలు చేయాలంటే అది కూడా రాజేంద్రరావుకు మింగు డు పడటం లేదని ఆరోపించారు. ధర్మం కోసం దేశం కోసం పాటుపడుతున్న బండి సంజయ్ పై ఆరోపణలు చేయడం అంటే సూర్యునిపై ఉమ్మి వేసినట్లేనని రాజేందర్ రావు గ్రహించాలని గుగ్గిళ్ళపు రమేష్ తెలిపారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తే పదవులు రావని గ్రహించాలని చురకలంటించారు.

ప్రజాభవన్ లో కార్యదర్శులతో ఎమ్మెల్యే సమావేశం

సూర్య తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలోని ప్రజాభవన్ కార్యాలయంలో తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశమైనారు. ఈ సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యలు అలాగే చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికీ ఆచరణీయం

సూర్య హుజురాబాద్

ప్రజల కోసం పోరాటం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆచరణీయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం 39 వ చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, రజక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తి, పటిమను అందరూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తోట రాజేంద్రప్రసాద్, కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, రజక సంఘ నాయకులు కొండపాక శ్రీనివాస్, నల్ల సుమన్, కొలిపాక శంకర్, రాజమౌళి, ప్రతాపరాజు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామారపు వెంకటేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి బోడ్డు రాజు, మండల నాయకులు గరిగే రాములు, అనుదీప్, సాయి, చందు, నిమ్మటూరి సాయి కృష్ణ, తాటిపాముల రాము, ఎర్ర శ్రీధర్, ఎర్ర నాగరాజు, ఎర్రపల్లి రమేష్, కుడికాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

సూర్య జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మునిసిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఆమె ఆశయాలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని,ఆమె పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని ఆయన గుర్తు చేశారు కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సదానందం శ్రీనివాస్ రవీందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు

బీసీలకు అధిక రిజర్వేషన్లు ఇవ్వాలి

సూర్య కొత్తపల్లి

బీసీలకు అధిక రిజర్వేషన్లు అమలు చేయాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ , బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అను మల్ల చంద్రమౌళి పేర్కొన్నారు. బిసి లకు అధిక రిజర్వేషన్లు జనాభా ప్రతిపాదికతన ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

పంట రుణాలకు కార్పొరేషన్ బ్యాంకుల కంటే

సహకార బ్యాంకులో ఉత్తమం

- కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

సూర్య - మానకొండూర్

సహకార సంఘాల బలోపేతానికి రైతులు సహకరించాలని పంట రుణాలకు కార్పొరేషన్ బ్యాంకుల కంటే సహకార బ్యాంకులు ముందంజలో ఉన్నాయని కెడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. మానకొండూరు మండలం లక్ష్మీపూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా పెట్రోల్ బంకును కొండూరు రవీందర్ రావు పునః ప్రారంభించారు. అనంతరం ఊటూర్ గ్రామంలో నాబార్డ్ వారి సహాయంతో 2000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదామును ప్రారంభించారు. అనంతరం కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా సహకారంతో సంఘం పరిధిలో ఉన్న పెట్రోల్ పంపులు రిటైల్ ఔట్ లెట్ బంకులుగా మారాయనీ, వాటిని మళ్ళీ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీని ద్వారా పెట్రోల్,డీజిల్ సేవలు అన్ని బంకుల మాదిరిగానే 24 గంటలు తెరిచి ఉంటాయని ఆయన తెలిపారు. సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే సొసైటీ నాలుగో స్థానంలో ఉందన్నారు .డిపాజిట్లు పెరిగితే సంఘం మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు.రైతులు ఆలోచించి డిపాజిట్లు పెంచుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కొంచెం ఆలోచిస్తే వ్యవసాయాన్ని వ్యాపారం కన్నా ఎక్కువగా చేయొచ్చుననీ దాని ద్వారా సహకార సంఘాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, ఊటూర్ సొసైటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి, ఎడ్ల సతీష్,వేములవాడ సొసైటీ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, గట్టు దుద్దేనపల్లి సొసైటీ చైర్మన్ అనబేరి రాధాకిషన్ రావు,సీఈఓ స్వామి, నాయకులు ఎడ్ల శ్రీధర్, ఎలగందుల సుదర్శన్, ఎడ్ల సుగుణాకర్, సంఘ డైరెక్టర్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్లో బిజెపి సభ్యత్వాలు ప్రారంభం

సూర్య హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బిజెపి సిద్ధాంతాలు నచ్చిన వారు, స్వచ్ఛందంగా సభ్యత్వాలు స్వీకరించాలని పలువురు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కార్యక్రమ కో ఆర్డినేటర్ కొలిపాక శ్రీనివాస్, కో ఆర్డినేటర్లు యంసాని శశిధర్, నరాల రాజశేఖర్, సీనియర్ నాయకులు మెరుగు రాజిరెడ్డి, న్యాయవాదులు కేసరి శేషయ్య, గూడూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు జెల్ల సుధాకర్, ముత్యం రావు, తూముల శ్రీనివాస్, ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు పైళ్ల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసిఆర్కు శక్తి పీఠం అందజేత

సూర్య గంభీరావుపేట

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ను ఎర్రవెల్లి లోని అయన నివాసం లో గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన అమ్మవారి ఉపాసకులు రాచర్ల రవిచంద్ర శర్మ శక్తి పీఠం అమ్మవారి ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు.

పెట్రోల్ బంక్ పునఃప్రారంబించిన ఎమ్మెల్యే

సూర్య తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్‌ను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావుతో కలిసి పాల్గొన్న మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పునఃప్రారంభించారు. అనంతరం బంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంకును రైతులందరూ సద్వినియోగం చేసుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా బ్యాంక్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సంఘం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసింది.రైతులు బ్యాంకు ద్వారా అన్ని రకాల సేవలు పొంది బ్యాంకు మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని ఒకప్పుడు నష్టాల్లో ఉన్న కరీంనగర్ బ్యాంక్ ఈరోజు లాభాల బాటలో పయనిస్తుందని అలాగే నష్టాల్లో ఉన్న పోరండ్ల బ్యాంకు కూడా మీ అందరి సహకారంతో అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు.రైతుల బ్యాంక్ గా ఉన్న కెడిసిసి అభివృద్ధి కోసం ఒక శాసనసభ్యుడిగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆయుర్వేదిక్ వృద్ధాప్య వైద్య శిబిరం కార్యక్రమం

సూర్య గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రములో ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 వయసు పైబడిన వృద్దులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ క్యాంప్ నందు రక్తపోటు, మధుమేహం,షుగర్, కీళ్ల నొప్పులు,నడుమునొప్పి, అర్శ మొలలు,ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ సాగర్,జిల్లా ప్రోగ్రాం అధికారి జి.ప్రవీణ్ కుమార్, పా ర్మాసిస్ట్ లు అనిల్,సుధాకర్ ఎఫ్.ఎన్.ఓ. సుమలత, గ్రామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపల్లి కురుమ వాడలో కుంకుమ పూజ

సూర్య కొత్తపల్లి

కొత్తపల్లి పట్టణంలోని గోకుల్ నగర్ కురుమవాడలో విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ 50 మంది మహిళ సోదరి మణులతో పెద్ద ఎత్తున నిర్వహించారు. 50 మంది మహిళలు ప్రత్యేకంగా ధరించిన డ్రెస్‌కోడ్‌తో కుంకుమ పూజ పండ్లు పూలు వినాయకుడికి సమర్పించారు. రేపు జరిగే అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని గణేష్ కమిటీ సభ్యులు తెలిపారు.

లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సూర్య - మానకొండూర్

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పంపిణీ చేశారు.మానకొండూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 74 మందికి గాను రూ.16,74500/-ల చెక్కులను ఎమ్మెల్యే వారికి అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సత్యనారాయణ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం విధులు మంజూరు చేసి చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆరోగ్యశ్రీ పథకంలో మరికొన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ లో వర్తించే విధంగా ఆడ్ చేయడం జరిగిందన్నారు. మధ్యలో దళారుల వ్యవస్థ ఉండకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకొనుటకు ఆన్లైన్ చేసిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మహిళ మండలి అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు మర్రి ఓదెలు,రామిడి తిరుమల్ రెడ్డి,నాయకులు ఎం.డి.ఇర్ఫాన్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బందెల మహేందర్, మాతంగి సహదేవ్, రామగిరి సంతోష్, కొంద్ర సురేష్, తదితరులు ఉన్నారు.

సామాజిక సేవలో సంతోషం, గుర్తింపు లభిస్తాయి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టం బహుకరించిన అల్పోర్స్ నరేందర్ రెడ్డి

సూర్య జగిత్యాల ప్రతినిధి

సమాజంలో సేవచేయడం వల్ల తృప్తితో పాటు గుర్తింపు లభిస్తుందని అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టం బహుకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన టువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయడం చాలా గొప్ప గుణమని, తోటి వారికి సహాయం అందించి నట్లవుతుందని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవా కార్యక్రమాలకి సమయం కేటాయించాలని చెప్పారు. ప్రతి ఒక్కరు కనీస కర్తవ్యంగా సమాజానికి బాసటగా నిలచి అభివృద్ధి పర్చాలని కోరారు. అల్పోర్స్ విద్యాసంస్థలు నాణ్యతమైన విద్యతో పాటు అంకితభావంతో సేవలను అందిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఇందుకు నిదర్శనం పలు సేవాకార్యాక్రమాలని చెప్పారు. ప్రతిఒక్కరు ఎటువంటి భేదభావం లేకుండా సమాజహితానికి ముందుండాలని కోరారు. అందులో భాగంగానే జగిత్యాల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాలలకు పోర్టబుల్ పబ్లిక్ అడ్రస్ సిస్టం ను బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ సేవ తో విద్యార్థులకు పరోక్షంగా సేవను అందించిన వారవుతామని అన్నారు. అదేవిధంగా త్వరలో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో బరిలో ఉంటున్నారని, పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని అదేవిధంగా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని ముఖ్యంగా జీవనోపాధి సమస్య, కనీస వేతనం, మౌళిక సదుపాయలు తదితర అంశాలు ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ దాసరి నాగభూషణం, ఆలియా మక్సూర్‌లు మాట్లాడుతూ అల్పోర్స్ నరేందర్ రెడ్డి సేవా భావ విషయంలోను ఆగ్రస్థానంలో ఉంటారని, సహాయం చేస్తుంటారని ప్రశంశించారు. మొట్టమొదటి సారిగా ఎన్నికల రంగంలోకి పోటిలో నిలబడుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఘనవిజయం సాధించాలని ఆక్షాంక్షించారు. విద్యార్థుల పట్ల ఉదార స్వభావాన్ని చూపిన నరేందర్ రెడ్డి ని ప్రిన్సిపాల్, సిబ్బంది ఆప్యాయంగా సన్మానించి ముందస్తుగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- తపస్ జిల్లా అధ్యక్షులు దేవయ్య

సూర్య,రాయికల్

రాష్ట్రంలోని విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినిపెల్లి ప్రసాద్ రావు లు ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ మండలం లోని కిష్టం పేట, అల్లీపూర్, ఉప్పు మడుగు కస్తూరిబావిద్యాలయం,ఆలూరు,రాయికల్ తదితర పాఠశాలలకు చెందిన ఉపాధ్యా యులచే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదును చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ 317 జి ఓ ఉపాధ్యాయులను వెంటనే తమ జిల్లాలకు పంపాలని,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి బీఈడీ,డిఎడ్ చేసిన సెకండరీ గ్రేడ్ వారితో కామన్ సీనియారిటీ తో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రాథమిక పాంశాల లో తరగతి కి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని,కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి పే స్కేల్ అమలు చేయాలని,సాధారణ సెలవుల సంఖ్య పెంచాలని కోరారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలని,పెండిగ్ లో ఉన్న నాలుగు డీ ఏ లకు వెంటనే జి ఓ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ,యస్ గంగాధర్,కస్తూరి భా విద్యాలయం ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌ను

కలిసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

సూర్య ధర్మపురి

హైదరాబాద్ పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం నూతనంగా నియమకమైన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మంత్రి దామోదర రాజనర్సింహ మినిస్టర్ క్వాటర్స్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌లు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

సూర్య ఎండపల్లి

ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన సాన జయాకర్, ఆంజనేయులు, మారుతి తల్లి సాన భీమవ్వ, గత మూడు రోజుల క్రితం మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గుల్లకోట గ్రామంలో మంగళవారం సాన భీమవ్వ చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సాన యాదిరెడ్డి,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సింహా చలం జగన్, తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి, రాజారాం పల్లి తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు గాజుల మల్లేశం, ఏలేటి చంద్ర రెడ్డి బిఆర్ఎస్ నాయకులు గాదం భాస్కర్ , వనం రమణయ్య, గొల్లపల్లి రాజు, బూసారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలి

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

సూర్య, రాయికల్

సమాజంలోని ప్రజలకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని రాయికల్ తహాసిల్దార్ ఖయ్యూం అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశా లలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తహసిల్దార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 265మందికి కంటి పరీక్షలు చేయగా, 84 మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించి,44 మందిని ఆపరేషన్ కోసం హాస్పిటల్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో తహసిల్దార్ ఖయ్యూం మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 1913 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని క్లబ్ సభ్యులను తహసిల్దార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్,సబీర్ మహమ్మద్, ప్రభాకర్, లయన్స్ క్లబ్ మాజీ డిసీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటి పెల్లి రాం రెడ్డి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్య క్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి, కనపర్తి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ సభ్యులు ఎద్దండి దివాకర్,దాసరి గంగాధర్,బొమ్మ కంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,సాంబారు శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, గ్రామీణ వైద్యులు ప్రవీణ్, ఉప్పుల నవ్య, యువకులు బాపురపు రాజీవ్,మారంపల్లిరాంకి పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించినబైండ్ల పోతురాజు సంఘం సభ్యులు

సూర్య -కోరుట్ల రూరల్

బదిలీపై వచ్చిన కోరుట్ల నూతన ఎస్ ఐ శ్రీకాంత్‌ను మంగళవారం కోరుట్ల మండల బైండ్ల పోతరాజు సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందచేసి శాల్వాతో సన్మనించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు అంబటి గంగాధర్, జంగా సురేష్ రాజ్,మండల సభ్యులు, పసుల ప్రకాష్, జంగా విష్ణు , జంగా ప్రమోద్ ,పసుల ప్రమోద్, అంబటి రవి, జంగా రవీందర్, అంబటి నీలకంఠం.కంటే రాజం, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలోమిగిలి ఉన్న సీట్ల కొరకు స్పాట్ అడ్మిషన్లు

సూర్య- కోరుట్ల

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలుర కోరుట్ల జగిత్యాల జిల్లా నందు 5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ఖాళీలు కలవు. అట్టి ఖాళీలను ఎస్సీ విద్యారులచే భర్తీ చేయుటకు స్పాట్ అడ్మిషన్ల కొరకు ఈనెల 12 గురువారంTGSWRS/JC(B) చింతకుంట కళాశాల (కరీంనగర్) నందు జరుగును. కావునా ఆసక్తిగల విద్యార్థులు ఉదయం 10:00 నికు తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని స్పాట్ కౌన్సిలింగ్ కి చింతకుంట పాఠశాలలో హాజరు కావాలని కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బండి బాబు తెలిపారు.

వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

సూర్య పెగడపల్లి

విష జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా వైద్యులు స్థానికంగా ఉండి వైద్య సేవలు అదించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. పెగడపల్లి మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓ.పి.ని చెక్ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఇన్ పేషంట్ ఔట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్లను వారికి అందుతున్న సేవలు డాక్టర్ల పనితీరు ఎలా ఉంది అని అడిగారు. ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలను కల్పించాలని స్టాక్ రిజిస్టర్ ప్రకారం మందులు నిల్వలు ఉన్నాయా లేదా అని చూసారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులందరూ అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సూచించారు. విష జ్వరాల ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్, డి ఐ ఓ శ్రీనివాస్ ఎమ్మార్వో రవీందర్, డాక్టర్ నరేష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకున్న అడ్లూరి

సూర్య ధర్మపురి

హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఖైరతాబాద్ బడా గణేషుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఖైరతాబాద్ మహా గణపతిని తాను ప్రతి సంవత్సరం తప్పకుండా దర్శించకుంటానని అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఆ స్వామి వారి దర్శనం నాకు ప్రతి సంవత్సరం దొరుకుతుందని అన్నారు. ధర్మపురి నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా ఆ దేవ దేవుడి ఆశీస్సులు మా పైన ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి రోజు ఆ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారనీ తెలిపారు. రాష్ట్ర ప్రజలు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

వర్షాలకు చెడిపోయిన మిషన్ భగీరథ పైపుల పునరుద్ధరణ

సూర్య కోరుట్ల- రూరల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ శివారులో ని వంతెనపై ఉన్న మిషన్ భగీరథ పైపులు, దాదాపుగా 7 నుండి 8 పైపులు నీటి వరదలో కొట్టుకుపోవడంతోనిన్నటి వరకు వరద తాకిడి అధికంగా ఉండడంతోపైపులను బయటికి తేవడానికి సాధ్యం కాకపోవడంతో సోమవారం రాత్రి నుండి కోరుట్ల మండల ఏపీ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో పనులను జెసిబి సహాయంతో నేలకొరిగిన పైపులనుపైకి లాగి నూతన పైపులను అమర్చారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య మాట్లాడుతూ ప్రజాసేవే నా లక్ష్యమని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తాజా మాజా సర్పంచ్ మన కడపలో అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్ల మధు, భూమేష్,సోమిశెట్టి నడిపి మల్లయ్య,కొక్కు రాజు, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు

సూర్య,రాయికల్



తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాయికల్ రజక సంఘ సభ్యులు ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయ కులు తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు.

గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజలు

సూర్య -కోరుట్ల

కోరుట్ల పట్టణం యెకీన్‌పూర్‌లో ఎవర్ గ్రీన్ యూత్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని ఎవర్గ్రీన్ యూత్ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి, కాశిరెడ్డి వెంకటరెడ్డి, మ్యాదరిలక్ష్మణ్ ,కాశిరెడ్డి జగన్ రెడ్డి,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకారుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి TMKMKS లెల్లెల బాలకృష్ణ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం జల వనరులు చెరువులు కుంటలను కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడడానికి గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం పిట్టల వెంకటేష్ అధ్యక్షతన ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ చెరువులు కుంటలు కబ్జాలు కాలుష్యం నుండి కాపాడాలని,వరదల్లో భారీగా నష్టపోయిన మత్స్యకాలను ఆదుకోవడానికి ఉచిత చేప పిల్లల పంపిణీ కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసి నిధులను నేరుగా మత్స్య సొసైటీ బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సొసైటీలలో మధ్య దళారీ విధానం పోవాలంటే ఉచిత చేప/రొయ్య పిల్లల పంపిణీ చేయాలని %ఖీఖీఖీ% అనేక సం.రాల నుండి పోరాడుతున్నామని దాని ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం 114 కోట్ల రూపాయలతో ఈ ఏడాది ఉచిత చేప పిల్లల స్కీం ప్రారంభించిందని ఉచిత చేప పిల్లల స్కీంలో భారీ ఎత్తున అవినీతి జరిగే అవకాశం ఉందని మత్స్యకారులందరూ చైతన్యంగా అవినీతిని ఎదిరించాలని పిలుపునిచ్చారు. ప్రతి మండల కేంద్రంలో ఒక్క ఎకరం స్థలంలో 50 లక్షల రూపాయలతో శాశ్వత హెరీల్ సెల్/రిటైల్ చేపల మార్కెట్లు నిర్మించి, ప్రజలకు పోషకాహారం మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల రాష్ట్ర స్థాయి చైతన్య సభలు ఈనెల 25న ఇబ్రహీంపట్నంలో నిర్వహిస్తున్నమని మత్స్య కారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట రెడ్డి,%ఖీఖీఖీ% కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జునగరి గణేష్ ఉపాధ్యక్షులు గనవేని లచ్చన్న సౌతాకారి సంపత్ పిట్టల సంపత్ చీకట్ల సతీష్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి

- నివాళులర్పించిన రజక సంఘం నాయకులు

సూర్య-పెద్దపల్లి టౌన్

పట్టణంలోని, తిలక్ నగర్ లో, చాకలి ఐలమ్మ విగ్రహానికి, పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, ప్రజా ప్రతిని ధులు, కుల సంఘ నాయకులు నివాళు లర్పించారు. అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్, తాడూరి శ్రీమన్, భూషణ వేణు సురేష్ గౌడ్, మాట్లాడుతూ, భూమికోసం, భూక్తి కోసం, విముక్తి కోసం, పోరాటం చేసిన, గొప్ప తెలంగాణ యోధురాలు, చాకలి ఐలమ్మ, నిజం దేశముఖలదోని పోరాటం చేసిన, వీర వనిత చాకలి ఐలమ్మ, హైదరాబాదు ట్యాంక్బండ్ పైన, ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి విజ్ఞప్తిచేసాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, సీనియర్ జర్నలిస్ట్, నరేంద్ర చారి. భీమజీ సురేందర్, రజక సంఘం నాయకులు, బొడ్డుపల్లి అశోక్, దొడ్డుపల్లి జగదీష్, గుడికందుల మల్లయ్య, కంది మారయ్య, పవనూరి లక్ష్మణ్, రాచమల్ల సతీష్, బొడ్డుపల్లి కృష్ణ, రమేష్, కుమారస్వామి, గుడికందుల శ్రీనివాస్, బొడ్డుపల్లి లక్ష్మణ్, సంపత్, ఎల్లబదారం మొగిలి, చిట్టి శ్రీనివాస్, ముక్కరలక్ష్మయ్య,శ్రీనివాస్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

నేత కార్మికుల బలిదానాలతోనే ప్రభుత్వం దిగి వచ్చింది

-చేనేత పవర్లూం కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల పట్టణంలో ఉపాధి లేక నేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడంతోనే ప్రభుత్వం దిగివచ్చి నేత పరిశ్రమకు ఉపాధి కల్పించేందుకు నిర్ణయం తీసుకుందని చేనేత పవర్లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి అన్నారు. మంగళవారం సుభాష్ నగర్ లోని కార్మిక భవనంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్లలోని పవర్లూమ్ పరిశ్రమలో తీవ్రమైన సంక్షోభం రావడంతో ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేని దీనస్థితిలో సుమారు పదమూడు మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని వెల్లడించారు. పవర్లూం కార్మికులకు ఉపాధి కల్పించేందుకు మహిళా సంఘాల సభ్యులకు చీరలను అందించే పథకాన్ని ప్రవేశ పెట్టడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి సిరిసిల్ల ప్రాంత పవర్ లూమ్ పరిశ్రమ, దాని అనుబంధ సంఘాల కుటుంబాలంతా రుణపడి ఉంటారన్నారు.

ఎస్సి వర్గీకరణ చెల్లదు, పునః పరిశీలించాలి

-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

సూర్య గంభీరావుపెట

ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చెల్లదని పునః పరిశీలించాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో వేలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందన్నారు.సుప్రీం తీర్పు మాలలకు అన్యాయం చేస్తుందని ఆర్టికల్ 341 ఎస్సీ వర్గీకరణ చెల్లదని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని. 59 షెడ్యూల్ కులాలను విభజించి మాలలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఎస్సీల రిజర్వేషన్ తొలగించే భాగమే ఈ వర్గీకరణ అని కొన్ని రాజకీయ పార్టీలు దళితులను కొన్ని వర్గాలను పావులుగా వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాలలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్సీ ఎస్టీ అట్టడుగు అన్ని వర్గాల కులాలను కలుపుకొని అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగాన్ని ,వెనుకడుగు వర్గాలకు కల్పించిన హక్కులను,కాపాడుకుంటామని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పేర్కొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

- సీపీ. ఎం.శ్రీనివాస్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపు కోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాత్రి పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన గణనాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. అన్ని మతాల వారు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజు నిబంధనలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ ఆంక్షలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. పెద్దపల్లి డీసీపీ చేతన, ఏసీపీ కృష్ణ , సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్,ఎస్ఐ లక్ష్మణ్ రావు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు

- అన్ని వసతులు కల్పించాలి

- మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య కోనరావుపేట

విద్యాలయాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మంగళవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యాలయం ఆవరణలోని పరిసరాలను, తరగతి గదులు, కిచెన్, తదితర వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.బాలుర, బాలికల డార్మిటరి , తరగతి గదుల్లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన రుచి,తరగతుల వారిగా విద్య బోధన పై అనే వివరాలను ఆరా తీశారు. టాయిలెట్లు తక్కువగా ఉన్నాయని వెంటనే రెండు టాయిలెట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ఎంపీడీఓను ఆదేశించారు. గ్రామం నుండి విద్యాలయం వరకు రోడ్ సరిగా లేదని రోడ్డు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు తరగతులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా పాఠాలు బోధించాలని ఆదేశించారు. అనంతరం నిమ్మపల్లి వర్షానికి దెబ్బతిన్న బ్రిడ్జి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,ఎంపీడీఓ శ్రీనివాస మూర్తి,అధికారులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళాశక్తితో ఆర్థిక ప్రగతి

-మెడికల్ కళాశాలలో క్యాంటీన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య రాజన్న సిరిసిల్ల

ఇందిరా మహిళాశక్తితో పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి పథానికి దోహదపడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాలలో తంగళ్ళ పల్లికి చెందిన మార్కండేయ మహిళా సమాఖ్యకు రూ. మూడు లక్షల రుణం మంజూరు కాగా,ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, డీపీఎంలు సంధ్యారాణి, పద్మయ్య పాల్గొన్నారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

మహిళల భద్రతే షి టీం లక్ష్యమని షి టీం ఇన్చార్జి ఎఎస్ఐ మల్లన్న అన్నారు.మంగళవారం పట్టణంలోని రంగ%శీ%పల్లి మైనారిటీ కళాశాల విద్యార్థులకు మహిళల భద్రత,సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.మహిళలు,విద్యార్థినులు ఈవ్టీజింగ్ గురైతే భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహాలత , సురేష్ తో పాటు భరోసా టీమ్, %ణఽజుఔ% టీమ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ విలేకరిపై చర్యలు తీసుకోవాలి

సూర్య-పెద్దపల్లి టౌన్

గోదావరిఖని విఠల్ నగర్ రేషన్ దుకాణం డీలర్ శివరాత్రి సురేష్ పై దాడి చేసి నకిలీ విలేకరి కొత్తపల్లి శివ చరణ్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మద్దెల నర్సయ్య కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డీలర్ సురేష్ సోమవారం బియ్యం పంపిణీ చేస్తున్న సమయంలో శివ చరణ్ అనే నకిలీ విలేకరి బెదిరించి దాడి చేయడంతోపాటు, డివైజర్ యంత్రాన్ని ధ్వంసం చేశాడని వాపోయారు. డీలర్ పై అకారణంగా దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈమేరకు అదనపు కలెక్టర్ పిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీలర్లు రాజు, రాజమౌళి, మండల అధ్యక్షుడు ఎలబోతారం శంకర్, ప్రధాన కార్యదర్శి గాండ్ల రవి కుమార్, రంగు అభిలాష్, సారయ్య, కిషన్ రెడ్డి, రాజమౌళి, ప్రకాష్ రెడ్డి, హన్వి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలతో పాటు లాభాల వాటా చెల్లించాలి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు తో పాటు లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చెల్లించాలి. ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారంపై ఈ నెల 30వ తేదీన చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హామీ ఇచ్చి మోసం చేయడం జరిగిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోల్ ఇండియా వేతనాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి నేటికి 9 నెలలు అవుతున్న కార్మికులకు ఇచ్చిన హామీ అమలు కాలేదని అన్నారు. కాబట్టి ప్రభుత్వం హామీలకు పరిమితం కాకుండా అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ తో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఎస్.రజిత, ఈ.లక్ష్మి, ఎం.పద్మ, కే.సావిత్రి, పీ. రేణుక, ఎస్.రమేష్, వసంత, భాగ్య, హారిక, బానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలు తొలగించేది వినాయకుడు

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు - పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఎక్కడ ఏ కార్యం చేపట్టిన మొదట వినాయకుడికే పూజలు చేయడం ఆనవాయితీ అని, వినాయకుడిని పూజించడం వల్ల విఘ్నాలు తొలగిపోయి అంతా మంచి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ పట్టణంలోని పలు వినాయక మండపాలను వెలిచాల రాజేందర్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తీగలగుట్టపల్లి, సరస్వతి నగర్, విద్యారణ్యపురి రోడ్ నెంబర్ వన్, శాస్త్రి రోడ్డు, ప్రకాశం గంజ్ టవర్ సర్కిల్, బోయవాడ, భగత్ నగర్ సర్కిల్, కిసాన్ నగర్ తో పాటు పలు

ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయచోట్ల మండపాల నిర్వాహకులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడినీ వేడుకున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఆయా చోట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగల విద్యాసాగర్, పోరండ్ల రమేష్, సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 48 డివిజన్ అధ్యక్షుడు గంగుల దిలీప్ కుమార్, మార్క రాజు, మాడిశెట్టి కిషన్, కట్ట జగన్, పాల్తేపు కిషన్, కీర్తి శ్రీనివాస్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

సూర్య కరీంనగర్ టౌన్

మంగళవారము ఉదయం నగరం లోని శ్రీ వెంకటేశ్వర బాలకల జూనియర్ కళాశాలలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెసిలిటీ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు .ఆత్యాధునిక పరికరాలను ఉపయోగించి కళాశాలలోని బాలికలకు, ఉపాధ్యాయులకు కంటి పరిక్షలు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కళాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు శరత్ మాక్సివిజన్ వారిని అభినంది%శీ%చారు విద్యార్థులనుద్దేశిస్తూ పిల్లల్లో పోషకాహార లోపం వలనే కంటి సమస్యలు ఎదురవుతాయని చిన్ననాటి నుండే ఆకుకూరలు, కూరగాయలు తగిన పౌష్టికాహారం తీసుకుంటే కంటి సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి బీ కట్టెకోల లక్ష్మణ్ బి.ఆర్ .ఎస్ పార్టీ జిల్లా నాయకులు బీ 003 సూర్య కొత్తపల్లి బీ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టే కోల లక్ష్మణ్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చిందని కానీ ఇంతవరకు నెరవేర్చలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు. తక్షణమే ప్రభుత్వ విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలిపారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన ఎండి అక్బర్ (50) మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామానికి చెందిన గుండేటి గణేష్(38) అప్పుల భారంతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చేసిన అప్పులను తీర్చలేక మద్యానికి బానిసై సోమవారం రోజున గడ్డి మందు తాగగా అది గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం భోజనం మృతి చెందాడు. కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిడ్జి సలాక దొంగలించిన వ్యక్తి అరెస్ట్. రిమాండ్ కు తరలింపు.

-ఎస్సై బి రామ్మోహన్

సూర్య గంభీరావుపేట

బ్రిడ్జి సలాక దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయి. బ్రిడ్జి కి సంబంధించిన సలాక దాదాపు రెండు క్వింటాళ్ల రాడ్స్ మంగళవారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది.దొంగతనం కేసును దర్యాప్తు చేయగా దొంగతనానికి పాల్పడిన నలుగురు వ్యక్తులలో ఒకరు కడమంచి రమేష్ అనే వ్యక్తిని పట్టుకొని రిమాండ్ కు తరలించామని అన్నారు. ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని సుమారు రెండు క్వింటాళ్ల సలాక రాడ్స్ దొంగతనం చేశారని సలాక తరలించడానికి ఉపయోగించిన ఆటో ట్రాలీని సీజ్ చేశామని ఎస్సై రామ్మోహన్ పేర్కొన్నారు.

బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు నివాళులు

సూర్య కరీంనగర్ టౌన్

చాకలి ఐలమ్మ పోరాటాల వీరనారి ఆమె ఉద్యమాలను ఆమె ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలందరూ హక్కుల కోసం పోరాటం చేయాలని మంగళవారం బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శి పెద్ది శ్రీధర్ రాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ సాహసంగా అనేక మందిని ఎదిరించి పోరాటాలు చేసి బీసీల ఆత్మస్థైర్యం నింపిన వీర వనిత. ఇలాంటి ఉద్యమ నాయకురాలిని ఆదర్శంగా తీసుకోవాలి రాబోయే కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానం లో జరిగే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాలని బీసీ సంఘాల జేఏసీ ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగింది జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీ లకు సముచిత స్థానం కల్పించాలి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీలందరూ కూడా ఉద్యమ నాయకురాలి ఆశయ సాధనకు కృషి చేయాలి కరీంనగర్ మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు మద్దతు ప్రకటిస్తే ఆ రాజకీయ పార్టీకే అందరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘాల జేఏసీ పక్షాన కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపూర్ రవీంద్ర చారి బీసీ నాయకులు గరిక కోటేశ్వర్ సాయి రాజు రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి పెద్దపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు దర్మల రవి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఇల్లందుల రమేష్ గౌడ్, దబ్బేట శ్రీకాంత్, రామ్మూర్తి, శ్రీనివాస్, హరీష్, భూమేష్, హరీష్, రాజు, నవీన్, చంద్రయ్య, అనిల్, దేవేందర్, కోమల్ రెడ్డి, అన్వర్, సమ్మయ్య, రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ప్రభుత్వ డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు ఆత్మహత్యలపై జరిగే నష్టం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు కూడా తొందరపడి ఆవేశంతో చెడు నిర్ణయాలు తీసుకోకూడదు అన్నారు. చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో ఉండి గొప్ప పేరు తెచ్చుకోవాలి అన్నారు. ఏదైనా విషయం మనసులో బాధ కలిగినప్పుడు తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడకుండా నిగ్రహ శక్తితో ఉండాలి అన్నారు. మీకున్న సమయంలో చదువుతోపాటు మీకు ఇష్టమైన క్రీడల్లో రాణించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీత, సిహెచ్ఓ సరస్వతి, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈ ఓ శ్రీనివాష్ వినీత్ ఏఎన్ఎం సరోజన, ఆశా వర్కర్లు భూలక్ష్మి, సరోజన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు కలవచర్ల విద్యార్థులు ఎంపిక

సూర్య సెంటినరీ కాలనీ

ఎద్దపల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న 10వ తరగతి విద్యార్థి ఏ.హరిశ్చంద్రప్రసాద్, 9వ తరగతి విద్యార్థి డి.కార్తికేయ ఈ నెల 01 వ తేదీన జరిగిన జిల్లా స్థాయి జూనియర్ ఇంటర్ బేస్ బాల్ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచి పెద్దపల్లి జిల్లా జట్టుకు ఎంపికై, ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు టి.శోభన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల చైర్మన్ బొనగాని హారిక, ఫిజికల్ డైరెక్టర్ కే.సతీష్, మరియు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పెద్దపల్లి జిల్లాతో పాటు, పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు.

వినాయక మండపాల వద్ద అన్నదానం

సూర్య సెంటినరీ కాలనీ

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ లోని వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్రియాల గనిలో ప్రమాదం

సూర్య సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో పని చేస్తున్న కోల్ కట్టర్ కుంట రాజేందర్ కి విద్యుత్ షాక్ తగిలి ప్రమాదం జరిగింది. గని లోపల 3వ సీమ్ లో డ్రిల్లింగ్ వేస్తుండగా డ్రిల్ మిషన్ నుండి విద్యుత్ సరఫరా అయి షాక్ తగిలింది. వెంటనే సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ కి తరలించారు. ప్రథమ చికిత్స చేసి గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

జిఎం కు వినతిపత్రం అందజేత

సూర్య సెంటినరీ కాలనీ

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు బేగంపేట రైతులు, కాంగ్రెస్ పార్టీ నేతలు సమస్యలను పరిష్కారించాలని మంగళవారం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వల శంకర్, దాసరి శివ, దుర్కి కొమురయ్య, బర్పటి కొమురయ్య, బర్పటి రాజయ్య, బర్పటి రాజేశం, కొట్టే రాజయ్య లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుక

సూర్య మంథని

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ-సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షపై విరోచితంగా పోరాడిన యోధురాలు, భూమి హక్కు కోసం సాయుధ పోరాటం చేసిన, చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటాలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండా శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోటికారి కిషన్ జి, పెరవేన లింగయ్య యాదవ్, ముస్కుల సురేందర్ రెడ్డి, కరుణ కృష్ణ, బూడిద శంకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

నూతన డిపిఓ కు సన్మానం

సూర్య సెంటినరీ కాలనీ

పెద్దపల్లి జిల్లా నూతన పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీర బుచ్చయ్య ని కమాన్పూర్ మండల ఎంపీవో కాటం భాస్కర్, ఉమ్మడి కమాన్పూర్ మండలం కారోబార్ల సంఘం అధ్యక్షుడు బర్ల భూమయ్య, ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి జిల్లా నూతన డిపిఓ గా బాధ్యతలు స్వీకరించిన వీర బుచ్చయ్య ను ఉమ్మడి కమాన్పూర్ మండలం కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మాలలతో సన్మానించి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు రాచకొండ భీమరాజు, నంది శ్రీనివాస్, మంగ సంతోష్, మేడ గోన శ్రీనివాస్ ,పెరుమండ్ల అభి,సాగర్ల నరేష్ ,దొడ్డి పేట కనకయ్య, కన్నూరి రామచందర్, మరల రమేష్ ,సాకేత్, ఇరుగురాల శంకర్, తదితరులు ఉన్నారు.

బొక్కుడు జాస్తి.. నాణ్యత నాస్తి..

- నాణ్యత చూడకపోయే.. తారు లేచిపోయే
- గుత్తేదారుతో అధికారుల చెలిమితోనే పనుల్లో నాణ్యతలేమి !
- తారు రోడ్డుకు అడుగు దూరంలోనే బావి ప్రమాదం జరిగితే కానీ రక్షణ కూడా నిర్మించరా?
- చేతితో గీకితే పోయే రోడ్డును నిర్మించిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి
- జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణం పై విచారణ చేపట్టాలని కోరుతున్న అబ్బాపూర్ ప్రజలు

సూర్య జూలపల్లి

రూ.10 లక్షలు పెట్టి ఇళ్లు కడితేనే ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటాం.. నాణ్యమైన సిమెంట్,ఇసుక తెప్పించి దగ్గరుండి మరీ నిర్మాణం చేయించుకుంటాం. ఎందుకంటే నిర్మాణం పది కాలాలు నిలిచి ఉండాలని.. పెట్టే ప్రతి పైసా మన కష్టార్జితం కాబట్టి. కానీ మన అధికారులు, సర్కార్ మాత్రం కోట్లకు కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చేసి రోడ్లు నిర్మించండంటూ చేతులు దులిపేసుకుంది. ఈ క్షణం కోసమే కాసుకు కూర్చున్న కాంట్రాక్టర్ ఇష్టారీతిగా రోడ్డు వేశాడు. నాణ్యమైన మోరం,కంకర వాడకపోవడంతో చాలా చోట్ల బీటీ పగుళ్లు ఏర్పడ్డాయి. అత్యంత నాసిరకంగా తారు రోడ్డును నిర్మించారని స్థానిక ప్రజలు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు నాణ్యత లోపంతో తారురోడ్డు నిర్మించారని, మట్టిరోడ్డుపై రంగు పూసిన విధంగా తారురోడ్డు వేశారని, కోటీ రూపాయల ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. గోరుతో గీకితే పెచ్చులు ఊడొస్తున్నాయని జిల్లా ఉన్నతాధికారులు ఈ బాగోతంపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని అబ్బపూర్ గ్రామ ప్రధాన రహదారి నుండి రైతు వేదిక, సమ్మక్క జాతర గద్దెల దారికి ఇటీవల పూర్తి చేసిన తారురోడ్ నిర్మాణంలో ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు వేసిన కొద్దిరోజులకే నెర్రెలు రావడం, రోడ్డు అంచు చివరన చేతులతో లేపితే రోడ్డు లేచిపోవడంతో నాసిరకమైన నాణ్యత ప్రమాణాలు బహిర్గతమవుతుంది. పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగం ఉన్నతాధికారులు రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షణ చేయకుండా చిన్నస్థాయి ఉద్యోగులు మాత్రమే పనులను పర్యవేక్షిస్తుండడంతో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా ఆదరాబాదరాగా పనులను

చేసేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మొదట బీటీ పొరను వేసిన తర్వాత హైప్రెజర్డ్ రోలర్‌తో బాగా రోలింగ్ చేస్తారని, నాలుగు గంటలు తర్వాత రోడ్డు గట్టిపడిపోతుంది కాబట్టి తర్వాత వాహనాల రాకపోకలు సాగించినా పాడవకుండా ఉంటుంది. రోలింగ్ కూడా అదే సమయంలో ఆదరాబాదరాగా ముగించేశారు. కంకర వేసిన సమయంలో రోలింగ్ సరిగా చేయలేదని తారు వేసేటప్పుడు కంకరపై ఉన్న మట్టిని శుభ్రం చేసి తారును మరిగించి కంకరపై వెదజల్లి తర్వాత యంత్రాలతో తారు వేస్తూ రోలింగ్ చేయాలి కానీ అలాంటి నిబంధనలు,నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో తారు రోడ్డు వేసిన 15 రోజులకే పెచ్చులూడిపోయింది. ఈ ఘటన జూలపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో జరిగింది. అబ్బాపూర్ ప్రధాన రహదారి నుండి రైతు వేదిక, సమ్మక్క జాతర గద్దెల వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోటి రూపాయల వ్యయంతో కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ప్రారంభం చేశారు. ఎలక్షన్ కోడ్ కారణంగా గుత్తేదారు ఆలస్యంగా పనులు మొదలు పెట్టి కల్వర్టులు నిర్మించి పనులు కొనసాగిస్తూ దారిలో రోడ్డుపైన ఉన్న ఇసుక,మట్టిని కూడా శుభ్రం చేయకుండా అంగుళంలోపు మందంతో గత ఆగస్టు 21న యంత్రాలతో తారు పోసి మమ అనిపించారని నాణ్యతలేని రోడ్డు పనులపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డును ఆనుకొని ఉన్న అతి పొడవైన వ్యవసాయ బావి ఉన్న కూడా రహదారి పక్కనే రక్షణ కూడా నిర్మించకుండా రోడ్డు పనులు పూర్తి చేశారని ప్రమాదం జరిగితే కానీ రక్షణ కూడా నిర్మించరా అంటూ ప్రజలు ఇంజనీరింగ్ విభాగం అధికారులపై మండిపడుతున్నారు. సమ్మక్క జాతర సమయంలో భక్తులు మద్యం సేవించి ఉంటారని అనుకోకుండా ఎదురుగా వాహనాలు వచ్చిన, అజాగ్రత్తతో వాహనం నడిపిన బావిలో పడిపోయే ప్రమాదం ఉందని తెలిసి కూడా అధికారులు రక్షణ కూడా నిర్మించక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్ల నిర్మాణం ఇలా చేయాలి

రోడ్ల నిర్మాణం సమయంలో కొత్తగా వేసే లేయరు కనీసం 40 మిల్లీమీటర్లు మందం ఉండాలి. వాహనాలు రాకపోకల సమయంలో తారు లేచిపోకుండా హైప్రెజర్డ్ రోలర్‌తో రోడ్డును పలుమార్లు రోలింగ్ చేయాలి. రోలింగ్ చేసిన తర్వాత ఎక్కడైనా రోడ్డు కుంగిపోతే అక్కడ మళ్లీ బీటీ వేసి తిరిగి రోలింగ్ చేయాలి. దీనివల్ల రోడ్డు కనీసం మూడు, నాలుగేళ్లపాటు గోతులు పడకుండా వుండేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా రోడ్డు వేసే సమయంలో కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితోపాటు మెటీరియల్ నాణ్యత, ప్రమాణాలను పర్యవేక్షించేందుకు థర్డ్ పార్టీ నుంచి ఒకరు ఉండాలి. దీనివల్ల రోడ్ల నిర్మాణంలో నాణ్యత పక్కాగా ఉండేందుకు అవకాశం ఉంటుంది. కానీ అలాంటివేవీ పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి చేపట్టే పనులు ఏడాది గడిచేసరికి పాడైపోవడం వల్ల అంతిమంగా ప్రజలే నష్టపోవాల్సి వస్తోంది.

అబ్బాపూర్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపంపై బయటపడిన అవినీతి

కొత్తగా వేసిన తారు రోడ్డు అంచు భాగాన్ని గ్రామ ప్రజలు చేతులతో పెకిళించారు. రోడ్డును చేతులతో కార్పెట్ మాదిరిగా చుట్టచుట్టారు. నిర్మాణం నాసిరకంగా ఉందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకంగా రోడ్డు నిర్మించిన సంబంధిత కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సదరు కాంట్రాక్టర్ వేసిన నాణ్యతలేని తారును తొలగించి నాణ్యతతో తిరిగి మళ్లీ నిర్మించాలని డిమాండ్ చేశారు. రోలింగ్ కూడా సరిగా చేయలేదని,కాంట్రాక్టర్ డబ్బులు ఆదా చేసేందుకు రోడ్డుపై ఉన్న మట్టిని కూడా శుభ్రం చేయించకుండ తారు వేశారని విమర్శించారు.

చివర అంచు నుండి చేతితో లేపితే రోడ్డు విరగడం సహజమే

- హనుమంతరావు, కాంట్రాక్టర్

రోడ్డు వేసిన నెలలోపు చివర అంచు నుండి చేతితో లేపితే విరగడం సహజమేనని కాంట్రాక్టర్ హనుమంతరావు నిర్లక్ష్యంగా సమాధానం. నాణ్యత లేకున్నా అధికారులు నాణ్యతతో పనులు చేసినట్లు ధ్రువీకరణ పత్రం ఇస్తారని ఒక రకంగా కమీషన్లకు కక్కుర్తి పడి నేను చెప్పినట్లే ఇంజనీరింగ్ విభాగం అధికారులు చేస్తారనే ధోరణిలో ఏం చేసుకుంటారో చేసుకోమని దురుసుగా,పొగరుగా సమాధానం ఇవ్వడం అధికారులతో ఆయనకున్న దోస్తీ ఎంతటిదో అర్థమవుతుంది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించుటకు విచారణకు ఆదేశించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

నాణ్యతకు తిలోదకాలు

అబ్బాపూర్ రోడ్డు పనులు పైన పటారం..లోన లొటారం అన్న చందంగా పూర్తి చేశారు. కల్వర్టులను, రోడ్డును బలోపేతంగా నిర్వహించాలన్న నిబంధనలను తుంగలో తొక్కి కల్వర్టుల వద్ద మూలమలుపులు సరైన పటిష్ట వెడల్పుతో నిర్మాణం చేయలేదని రైతు వేదిక వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహిస్తే లారీలకు మూల మలుపులు సవాల్ గా మారుతాయి. చేతితో గీకితే లేచిపోయే రోడ్డు నిర్మించిన గుత్తేదారుపై చర్యలు తీసుకొని రోడ్డును నాణ్యతతో అధికారుల పర్యవేక్షణతో పునర్నిర్మించాలి.

- పసునూటి శ్రీనివాస్, పత్తిపాక విండో వైస్ చైర్మన్

రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత పాటించలేదు. సరైన రోలింగ్ చేయలేదు. తారు వేసేటప్పుడు కంకరపై ఉన్న మట్టిని శుభ్రపరచలేదు. మట్టిపై నల్ల రంగు వేసిన చందంగా పని పూర్తి చేసి చేతులు దులుపుకున్నాడు. మూల మలుపులు సరైన విధంగా నిర్మాణం చేయలేదు. జిల్లా అధికారులు నాణ్యత పరిశీలించి చర్యలు తీసుకోవాలి. రోడ్డును కార్పెట్ మాదిరిగా చుట్టవచ్చు నా చేతులతో నేను చుట్టాను. పలుగు పార కూడా ఉపయోగించలేదు.

- గోడిసెల ధర్మయ్య, సమ్మక్క సారక్క జాతర కమిటీ సభ్యులు

నాణ్యత పరిశీలించాకే బిల్లులు

అబ్బాపూర్ రోడ్డు పనులు ఇటీవలే పూర్తయ్యాయి. పనులును పరిశీలిస్తాం. నాణ్యత పరమైన పరీక్షలు నిర్వహించిన తర్వాతే బిల్లులు చెల్లిస్తాము. నాణ్యత లోపాలు ఉంటే కఠినంగా వ్యవహరిస్తాము. చేతితో లేపితే రోడ్డు లేస్తుంది అంటే నాణ్యత లోపం ఉన్నట్లే పరిశీలించి చర్యలు తీసుకొని నాణ్యత లోపాలు రుజువైతే బిల్లులు నిలిపివేసి తిరిగి పునర్నిర్మాణం చేసిన తర్వాతే చెల్లిస్తాం. రోడ్డు పక్కనే ఉన్న బావికి రక్షణ గోడ నిర్మాణం ప్రతిపాదనలో లేదు. ప్రస్తుతానికి నిధులు మిగిలితే గోడ నిర్మాణం లేకుంటే రక్షణ రాళ్లు ఏర్పాటు చేస్తాం.

- గిరీష్ బాబు పిఆర్ ఈఈ పెద్దపల్లి

బిఆర్ఎస్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బిఆర్ఎస్ ఔట్ డేటెడ్ పార్టీ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం అని నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ.. పార్టీకీ 60 లక్షల కార్యకర్తలు ఉన్నరని అన్నారు. తెలంగాణ వస్తేనే నువ్వు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా... కేంద్ర మంత్రి అయ్యావని గుర్తుంచుకో ..మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలిచాం.. మీరు ఎన్ని సీట్లు గెలిచారు బిఆర్ఎస్ అంటేనే బిజెపి కాంగ్రెస్లు వణికి పోతున్నాయి. తెల్లారితే బిఆర్ఎస్ అంటే వణికిపోతూ... మీరు చేయాల్సిన కర్తవ్యాన్ని మరిచిపోతున్నారు అని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు... ఆరుగురు ఎంపీలు ఉండి తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి . రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బిజెపిల నాయకులను గ్రామాల్లోకి రావద్దంటూ నో ఎంట్రీ బోర్డులు పెట్టే రోజులు దగ్గరపడ్డాయి.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి... బిఆర్ఎస్ సత్తా చాటుతాం... పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం అని అన్నారు .ఉద్యోగులు... పింఛన్దారులు... ఇండ్లు లేని నిరుపేదలను... రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ది సెప్టెంబర్ మాసం సగం గడవడానికి దగ్గరకు వస్తుంది... ఇప్పటికీ ఆగస్టు మాసంలో ఇవ్వాల్సిన పింఛన్ ఇవ్వలేదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకొని కాంగ్రెస్ పాలకులు... తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి... తెలంగాణ తల్లి విగ్రహం ముందు ముక్కు నేలకు రాయాలి... మీ మీ పదవులకు రాజీనామా చేయాలి అని అన్నారు. ఇప్పటికైనా అటు బిజెపి ఇటు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నేతలను తిట్టడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి... లేదా మీ పదవులకు రాజీనామా చేయండి. ఇట్టి ప్రెస్ మీట్ లో టిఆర్ఎస్ పార్టీ నగరం మైనార్టీ అధ్యక్షులు షౌకత్ , నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ బిఆర్ఎస్

పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్ , బిఆర్ఎస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 29వ డివిజన్ అధ్యక్షులు జెల్లోజీ శ్రీనివాస్, 54 వ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ 55 వ డివిజన్ యూత్ అధ్యక్షులు సతినేని శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు గుండెల్లీ రాజకుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నయీమ్,నవీన్, సంపత్, జావీద్,నదిమ్,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత

-రామగుండం కమిషనరేట్ పరిధిలో 4,656 గణేష్ విగ్రహాలు -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

సూర్య-గోదావరిఖని:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో గణేశ్ ఉత్సవాలు, నిమజ్జన శోభ యాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వినాయక మండపాలలో కొలువుదీరిన గణనాథులకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని ఇక్కడి పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2,405, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2,251 మొత్తం రామగుండం పోలీస్ కమిషనర్ వ్యాప్తంగా 4,656 విగ్రహాలకు నిబంధనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వివరాలను పోలీసులు ఆప్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకొని ట్యాబ్ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు నిర్వాహకులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ట్యాగింగ్కు అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు, మండపం ఏర్పాటు, నిమజ్జనం ఏరోజు, ఎక్కడ చేస్తారనే వివరాలు, నిమజ్జన సమయం, రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. మండపాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది డేటాను పోలీస్ యాప్ లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా, సమస్యాత్మక ప్రాంతాలతో పాటు మండపాల వద్ద ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం తెలుస్తుందని, కొద్ది నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకునేందుకు అవకాశం ఉంటుందని సీపీ తెలిపారు. పోలీస్ అధికారులు,

సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ పెట్రో కార్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తోపాటు అధికారులు రోజులో ఉన్న 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గణేష్ మండపాల వద్ద భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వచ్చే విధంగా చూడాలని, ఇతర మతాల వారిని, వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా పాటలు ఉండకూడదని, ముఖ్యంగా శాంతి భద్రతల సమస్య తలెత్తే విధంగా ప్రవర్తిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని, నిమజ్జనం సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, ఆంక్షలు తూచా తప్పకుండా పాటించాలని, శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా భక్తులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ సన్మానం

-పాఠశాలలో అందిస్తున్న సేవలపై ప్రశంసలు

సూర్య రాజన్న సిరిసిల్ల.

కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న పాకాల శంకర్ గౌడ్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ఝా అభినందించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరా బాద్ లో మంత్రుల నుంచి పాకాల శంకర్ గౌడ్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, టీచర్ ను కలెక్టర్ సన్మానించి, ఆయన విద్యార్థులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు.

-సైన్స్ పై ప్రయోగాలు..

సైన్సు ఉపాధ్యాయుడుగా ప్రయోగాలు విద్యార్థులతో చేపిస్తూ సైన్స్ ఎగ్జిబిషన్లో, ఇన్స్పైర్ అవార్డులలో, అటల్ టింకరింగ్ లాబ్ నిర్వాహనలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. తను గైడ్ టీచర్ గా తయారు చేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ 2022-23 సంవత్సరానికి ఇన్స్పైర్ మానాక్ జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికై పలువురు మనల్ని పొందింది. ఈ నెలలో డిల్లీ ప్రదర్శనలో పాల్గొననుంది. గతంలో మూడు సార్లు ఇన్స్పైర్ మానక్ రాష్ట్ర స్థాయికి , జేఎన్ఎంఎస్ఎస్ సైన్స్ ఎగ్జిబిషన్ లో రెండు సార్లు రాష్ట్ర స్థాయికి తను గైడ్ టీచర్ గా ప్రాజెక్ట్ లు ఎంపిక అయ్యాయి. విద్యార్థి పరిపూర్ణుడుగా రూపొందాలంటే అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఉద్దేశంతో సహా పాఠ్య కార్యక్రమాలు, బోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ప్రశంసలందుకున్నారు. టీచర్ శంకర్ గౌడ్ ను పలువురు అభినందించారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

సూర్య కోనరావుపేట

చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో, మామిడిపల్లి లో రజక సంఘం , గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకురాలు జవ్వాజి విమల,మాజీ ఎంపిటిసి చారి,రజక సంఘం అధ్యక్షుడు లోకుర్తి లింబయ్య, ఉపాధ్యక్షులు లోకుర్తి అంజయ్య, సభ్యులు శంకర్, నారాయణ, లక్ష్మణ్ ,రమేష్, తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్

సూర్య ముస్తాబాద్

కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ ఆధ్వర్యములో చిప్పలపెల్లి కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షులు గా సతీష్ ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమములో మేస్త్రి మనోహర్, తాడేపు ఏళ్లము, కొమ్మెట రాజమల్లు,శీలం స్వామి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు గాడిచర్ల భరత్,ఉపాధ్యక్షులు మల్లారెడ్డి,దేవరాజు,బాల కొమురయ్య,ఎండీ జా హంగీర్,పోచయ్య,హనుమాయ్య,గట్టయ్య,రమేష్,లింగం,స్వామి,శ్రీకాంత్,శ్రీని వాస్ శ్రావణ్,అజయ్,చందు,వినయ్,అభి,విజయ్,రాకేష్,ప్రేమ్ చంద్, అనిల్, దేవరాజు, చందు,తదితరులు పాల్గొన్నారు.

మానసిక కుంగుబాటు ఆత్మహత్యలకు దారి తీస్తుంది..పున్నం చందర్

సూర్య సిరిసిల్ల టౌన్

మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని బి.వై.నగర్ లో పవర్ లూమ్స్ కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కనుకుంట్ల పున్నంచందర్ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మనో వికాస సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ పున్నంచందర్ మాట్లాడుతు మానసిక కుంగుబాటు ఆత్మహత్యలకు దారితీస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల నివారణకై ఈ రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సామాజిక కార్యకర్తలు రాపెల్లి లత,కొండ ఉమ,వేముల అన్నపూర్ణ,బూర శ్రీమతి,కార్మికులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు బీఆరెస్ నాయకుల నివాళి

సూర్య వేములవాడ

వేములవాడ పట్టణంలో జరిగిన "చిట్యాల(చాకలి) ఐలమ్మ" వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్తపు రాజు, కౌన్సిలర్ సిరిగిరి చందు, ప్రసాద్ రావు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, నరాల దేవేందర్,జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారపు రాము, మాజీ సర్పంచ్ తిరుపతి,రూరల్ మండల అధ్యక్షులు మొగిలి అంజయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య,ఉపాధ్యక్షులు నేరెళ్ల నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవయ్య, మహేందర్ యాదవ్, ప్రేమ్ చారీ, లిక్కిడి మహేందర్, కర్ల శేఖర్,రాజేష్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

సూర్య బోయినపల్లి

బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. చిట్యాల చాకలి ఐలమ్మ జననం సెప్టెంబర్ 26, 1895, మరణం సెప్టెంబర్ 10,1985, వరంగల్ జిల్లా రామపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో ఓరుగంటి సాయిలు, మల్లమ్మ దంపతులకు జన్మించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారిని వీరవనితగా చాకలి ఐలమ్మ గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మండల నాయకులు ఆవుల రాములు, అనుముల రవి, పంతల మల్లయ్య, పూదరి లింగయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ

సూర్య ఇల్లంతకుంట

తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అని రజక సంఘ అధ్యక్షులు పైడి(బొట్టు)రాజు అన్నారు. మంగళవారం మండలం లోని కందికట్కూరు గ్రామం లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి, ఉపాధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి లచ్చయ్య, క్యాషియర్. శ్రీనివాస్,శ్రీనివాస్, పరుశరాములు. అంజయ్య, నరేష్,రవి, రాజ్ కుమార్, పోచయ్య, మహేష్.,నాగరాజు, భూమయ్య,భీమయ్య, బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతు సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండలం లోని మామిడిపల్లి లో ఆదర్శ రైతు సహకార సంఘం నూతన కమిటీ ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ నూతన కమిటీ చైర్మన్ గా ముత్యాల కిషన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పన్నాల రవీందర్ రెడ్డి ,?ఎల్లాల రంగారెడ్డి, ?బుర్ర బాలయ్య, ?తీపిరెడ్డి మహేందర్ రెడ్డి ,?తీపిరెడ్డి మల్లారెడ్డి, ?రెడ్డివేణి మల్లేశం, ?కాటిపెల్లి వేణు రెడ్డి ,తక్కల్ల ఎల్లారెడ్డి లను డైరెక్టర్లు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సదరం శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

- వేములవాడలో ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహణ

సూర్య వేములవాడ

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్థో వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు ఎందరికి పరీక్షలు చేశారో వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్యను అడిగి తెలుసుకున్నారు. 36 మందికి గానూ 33 మందికి చేసినట్లు కలెక్టర్ దృష్టికి డాక్టర్ తీసుకెళ్లారు. ఇక్కడ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, డీఆర్డీవో ఏపీఎం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

సూర్య సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణంలోని చాకలి ఐలమ్మ చౌరస్తాలో సిరిసిల్ల రజక సంఘం ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాలు పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ సభ్యులు వెల్దండి దేవదాసు,లింగంపల్లి సత్యనారాయణ,అన్నారం శ్రీనివాస్,దార్ల సందీప్, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తెర దేవదాస్,మాల మహానాడు నాయకులు రాగుల రాములు,రజక సంఘం నాయకులు బాలయ్య, కాసర్ల మహేందర్,మారుపాక శ్రీనివాస్,విక్రమ్, శ్రీనివాస్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మెట్టు సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మంగళవారం స్థానిక మాజీ ఎంపీటీసీ, ఆర్ఎంపీ వైద్యులు జనగామ రవి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలు కుమారుడు లక్ష్మణుకు ఆర్థిక సహాయం అందజేశారు.

విద్యార్థులకు లైంగిక వేధింపులపై అవగాహన

సూర్య ఇల్లంతకుంట

మండలంలోని వల్లంపట్ల కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులకు చిన్న పిల్లల మీద జరిగే లైంగిక నేరలపై ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్ అవగాహన కల్పిం చారు. విద్యార్థులకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్లపై అవగాహన తెలియజేస్తూ, ఎవరైన తెలియని వ్యక్తులు ఇబ్బంది పెట్టడం, ఎవరైనా లైంగికంగా ఇబ్బంది పెడితే 100 డయల్ లేదా 1098 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచిం చారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, పోలీస్ కానిస్టేబుల్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.